18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 1 ఫిబ్రవరి 2025 పేజీలు : 15

ప్లాస్టిక్ గోదాములను తరిమేయండి

# పర్యావరణాన్ని కాపాడండి

- జల్ ఎల్లిలో ప్లాస్టిక్ భూతం
- అనుమతులు లేకుండా అక్రమంగా వెలుస్తున్న పరిశ్రమలు
- ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం
- నిద్రమత్తులో అధికారులు
- అనుమతులు లేకుండా అక్రమంగా వెలుస్తున్న గోదాములపై చర్యలు తీసుకోండి: ప్రజలు



2 లో

గద్దర్ అనేది ఒక పేరు కాదు

# అది ఒక కెరటం

- సమాజంలో జరుగుతున్న అన్యాయంపై పాట రూపంలో తిరగబడిన బల్లెం
- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం.

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 31)**: గద్దర్ అనేది ఒక పేరు కాదు అది ఒక కెరటం, సమాజంలో జరుగుతున్న అన్యాయంపై పాట రూపంలో తిరగబడిన బల్లెం అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కొనియాడారు. వికారాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి, భాషా సాంస్కృతిక శాఖ సారథ్యంలో నిర్వహించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77వ జయంతి కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిలు గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మిగతా 3లో

# తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్ నిర్మాణం

- పేదలు పీజీలు, పీహెచ్‌డీలు చదవాలి
- మొగిలిగిద్ద పాఠశాల ఓ చారిత్రాత్మకం
- విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యం పెంపొందాలి
- మొగిలిగిద్ద పాఠశాల భవనానికి రు. 10 కోట్లు
- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





మొగిలిగిద్ద గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల 150 వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసిన ముఖ్యమంత్రి పాఠశాల ఆవరణలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... మిగతా 2లో

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 31): తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్ నిర్మాణం జరుగుతుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ విద్యను ప్రధానంగా ఎంచుకుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగ ర్ మండలంలోని

# ఐంయామ్ ఇన్ ఫీల్డ్!



ఉదయం 11 గంటల వరకు అందుబాటులో లేని మండల విద్యాశాఖ అధికారి


- వేళకు రాని అధికారులు, సిబ్బంది
- మేము వచ్చినప్పుడే లెక్క..!
- 11 దాటినా ఆఫీస్‌లో ఖాళీ కుర్చీల దర్శనం
- మాదే ఆఫీస్.. అంతా మా ఇష్టం...
- ఏ టైమ్‌కు వచినా సమయానికి వెళ్తాం
- ఆఫీస్‌కు వచ్చి వెనుదిరిగి పోతున్న ప్రజలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 31) :మేడ్చల్ మండలంలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు తమ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలు దాటినా అధికారులు తమ తమ కార్యాలయాలలో లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. అటెండర్, ఆఫీసు సిబ్బంది ఒకరు మాత్రమే ఉండడం ఆశ్చర్యానికి గురి చేసింది. 11 దాటినా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. అధికారులు లేకపోవడంతో ఆఫీస్ అంతా ఖాళీగా ఉంది. సార్ / మేడం ఇంకా రాలేరా లేక సెలవు పెట్టారా అని అడగ్గా...

నేనైతే సమయానికి వచ్చాను నాకు ఏమి తెలువదని కొంతమం ది సిబ్బం ది చెప్పగా... మరికొంతమంది సిబ్బంది మా సార్/ మేడం పని మీద వెళ్లారు అని చెప్పడం గమన్హారం ! అధికారులు ఎప్పుడు వస్తారో..? ఎప్పుడు వెళ్తారో..? మిగతా 3లో

జగదాంబ భవానీ మరియు జగద్గురు సేవాలాల్ మహారాజ్ వారి
18వ వార్షికోత్సవ ఆహ్వానము
శ్రీశ్రీశ్రీ తపస్వీ బాల బ్రహ్మచారి జగద్గురు రాంరావ్ మహారాజ్
తేది: 01.02.2025 శనివారం నుండి తేది 04.02.2025 మంగళవారం వరకు
స్థానిక వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండ గ్రామములో వెలసిన 'జగదాంబ భవానీ మరియు జగద్గురు సేవాలాల్ వారి 18వ వార్షికోత్సవం నిర్వహించబడును.
కావున భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదములు స్వీకరించి దేవి అనుగ్రహమునకు పాత్రులు కాగలరు.
నేనావత్ కిషన్ నాయక్
DCCB డైరెక్టర్
ఆహ్వానితులు
దేవాలయ ఫౌండర్ ట్రస్టీ , సెల్ : 9182306925
మరియు కుటుంబ సభ్యులు , వెంకటాపూర్ తండ ప్రజలు

# తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్ నిర్మాణం




**మొదటిపేజీ తరువాయి...** మొగిలిగిద్ద గ్రామ ప్రభుత్వ పాఠశాల 150 వార్షికోత్సవాలు పూర్తి చేసిందని ప్రొఫేసర్ హరగోపాల్ పిలుపు మేరకు గ్రామానికి రావడం జరిగిందన్నారు. హైదరాబాద్ నిజాం సంస్థానం పూర్తయి ప్రజా పాలన ప్రారంభమైన తరువాత ఈ పాఠశాల విద్యార్థి బూర్గుల రామకృష్ణారావు మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారన్నారు. పాలమూరు జిల్లా నుండి ముఖ్యమంత్రిగా గెలిచిన రెండవ ముఖ్యమంత్రిగా ఈ పాఠశాలకు రావడం జరిగిందని, పాలమూరు బిడ్డగా చారిత్రక నేపథ్యం ఉన్న పాఠశాలను, గ్రామాన్ని అన్ని విధాలుగా తీర్చుదిద్దుతామన్నారు. గతంలో 125 వార్షికోత్సవ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై జూనియర్ కళాశాలను మంజూరు చేసిన విషయాన్ని ప్రొఫేసర్ హరగోపాల్ తనకు తెలియజేశారన్నారు. పాలమూరు జిల్లాలో ఉన్న చారిత్రక మొగిలిగిద్ద పాఠశాల పున:నిర్మాణానికి గాను రూ.10 కోట్లు మంజూరు చేశామని, అదేవిదంగా గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి రూ. 5 కోట్లు , లైబ్రరీ, గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. అదే విదంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరిక మేరకు గ్రామంలో మైనారిటీల కోసం షాదీఖానా ఏర్పాటుకు నిదులు మంజూరు చేస్తామన్నారు. ఉర్దూ మీడియంతో ప్రారంభమైన పాఠశాల ఈ సమాజానికి ఉపయోగపడే ఎంతో మేధా సంపత్తిని సృష్టించిందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సాంకేతిక నైపున్యాన్ని పెంచుకోవాలన్నారు. ఇందుకోసం మొగిలిగిద్దలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేస్తున్నట్లు పేర్కోన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్తను నిర్వీర్యం చేసిందని, కనీసం పదేళ్ల కాలంలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టలేదన్నారు. దీంతో ఉపాధ్యాయులు లేక మూత పడిన పాఠశాలలు చాలా ఉన్నాయని ఈ ప్రభావం పేద విద్యార్థుల చదువుపై పడిందన్నారు. పేదలకు విద్య దూరమయితే విద్యాహక్కును కాలరాసిన వారవుతామని, అధికారంలోనికి వచ్చిన వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి 55 రోజుల్లో 11వేల మంది ఉపాధ్యాయులను నియమించామన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో విద్యావకాశాలు తక్కువగా ఉన్నాయని యూనివర్సిటీలు ఏర్పాటు చేశారన్నారు. పేదలు పీజీలు పీహెచ్‌డిలు చదవాలని ఆకాంక్షించారు. గత పదేళ్లలో యూనివర్సిటీలకు వీసిలను నియమించకుండా వాటి ని పునరావాస కేంద్రాలుగా మార్చారన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన వెంటనే వీసి లను నియమించి, అందులో పనిచేసే ప్రొఫేసర్‌ల రిటైర్మెంట్ వయస్సును 5 ఏళ్లు పెంచిందన్నారు. విద్యాశాఖను తనవద్దే పెట్టుకుని విద్యావ్యవస్థను పటిష్ట పరిచేందుకు కృషజచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగానే 21 వేల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో విద్యాశాఖ కోసం కేటాయించినట్లు తెలిపారు. బడ్జెట్‌లో 7 శాతం ఉన్న ఈ కేటాయింపు 15 శాతానికి పెంచే విదంగా చూస్తామన్నారు. విద్య కోసం వెచ్చించే ప్రతి రూపాయి ఖర్చు కాదని, అది భవిష్యత్ కోసం పెట్టుబడిగా చూడాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో బాగంగా గెలిచిన వెంటనే 21 వేలమంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 35 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలు ఎలాంటి వివాదం లేకుండా చేయగలిగింది అన్నారు. మహాత్మాగాంధీ యంగ్ఇండియా పత్రిక నడిపి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన స్పూర్తిగా యంగ్ ఇండియా స్కీల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24లక్షల మంది విద్యార్థులుంటే, 12వేల 500 ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో 31 లక్షల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. లోపం ఎక్కడుందో గుర్తించే విదంగా సమాజంలో ఆలోచనల్లో మార్పు రావాలని అన్నారు.

**ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయండి – ఎమ్మెల్యే**

గత ప్రభుత్వ హయాంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరైనా భూమి, నిదులు కేటాయించలేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తే స్థానిక విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. షాద్ నగర్ నియోజరవర్గంలో ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని సీఎంని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సి ప్రోపేసర్ కోదండరాం, ప్రొఫేసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి :పి.శివకుమార్ గౌడ్.




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 31) : వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శివకుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ స్కూల్, కాలేజీలలో వసంత పంచమి పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ వింత ఆఫర్లతో వారిని మభ్యపెడుతున్నారని అన్నారు. అకాడమిక్ సంవత్సరం పూర్తి కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ స్కూల్, కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక సేవా దృక్పథంతో నడిపించాల్సిన పాఠశాలలు, కాలేజీలు ఇవాళ కేవలం ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నాయని అన్నారు. విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా విస్మరించి వాటి నియమ, నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆకర్షణీయమైన బంపర్ ఆఫర్ల పేరుతో విద్యార్థులను మోసం చేస్తూ వారి తల్లిదండ్రుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ ఉన్నత అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి ఇలాంటి కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మురుగునీటి సమస్య పరిష్కారానికి ఎంపిడిఓకు వినతి



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 31): నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతి పరిధిలోని జంగోనిగూడ పృథ్వీకాలనీలో మురుగునీటి పారుదల సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు, వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు నందిగామ ఎంపిడిఓ సుమతికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇండ్లనుండి వెలువడే మురుగునీరు స్థానికంగా ఉన్న హనుమాన్ దేవాలయంలోకి చేరుతున్నట్లు, అంతేగాకుండా రోడ్లపక్కన పారుతున్న మురుగునీటితో దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధుల భయంతో కాలనీవాసులు ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. అంతేగాకుండ ఇండ్లమధ్య మురుగునీరు నిల్వ వుండడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ సమీప గృహాల వారు ముక్కులు బిగబట్టి నివాసముండాల్సిన దుస్తితి నెలకొన్నట్లు వారు వివరించారు. పృథ్వీకాలనీలో వీధిలైట్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసేలా తక్షణమే చర్యలు చేపట్టాలని వారు ఎంపిడిఓకు ఇచ్చిన వినతిలో కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో కాలనీవాసులు ఆంజనేయులు యాదవ్, సుధాకర్ యాదవ్, వెంకటేష్, యాదయ్య, పరమేష్,, రాజగౌడ్, వంశీ తదితరులున్నారు.

ప్లాస్టిక్ గోదాములను తరిమేయండి

## పర్యావరణాన్ని కాపాడండి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 31):జల్ పల్లి మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా అక్రమంగా వెలుస్తున్న పరిశ్రమలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్లాస్టిక్ గోదాములు, చేగోడీ పరిశ్రమలు వెలిసి, వాయు కాలుష్యాన్ని పెంపొందించి పర్యావరణానికి ముప్పు తెస్తున్నాయి. ఇలాంటి పరిశ్రమల వలన మున్సిపాలిటీ ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుకునే పరిస్థితి లేదని చెప్పవచ్చు. చిన్న పరిశ్రమల నుంచి పెద్ద పరిశ్రమల వరకు మున్సిపల్ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా పరిశ్రమలు వెలిసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలు, దుర్వాసన, పొగతో స్థానిక ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. ఒకపక్క వాయు కాలుష్యం, మరోపక్క ప్లాస్టిక్ గోదాములతో ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ చుట్టూ పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో, ప్లాస్టిక్ గోదాములు, పరిశ్రమలు ఏర్పడడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీ, పెద్ద చెరువు కట్ట కింద జనవాసాల మధ్యనే అనేక గోదాములు ఏర్పడ్డాయి. వాటి వలన వచ్చే వ్యర్థాలను రోడ్లపై పాడేస్తూ, గోదాముల సమీపంలో రాత్రి సమయంలో నిప్పంటించి పొగతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. గతంలో జల్ పల్లి మున్సిపాలిటీ ప్రాంతంలో అనేకసార్లు ప్లాస్టిక్ గోదాములు అగ్నికి ఆహుతి అయ్యాయి. వాటి నుంచి వెలువడే వాయు కాలుష్యం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఇంత జరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు మాత్రం వాటిపై చర్యలు తీసుకోరు, పట్టించుకోరని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేసవికాలంలోనైతే ప్లాస్టిక్ గోదాములతో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు ప్రజలు. అనుమతులు లేకుండా వెలుస్తున్న అక్రమ గోదాములు, పరిశ్రమలపై అధికారులు చర్యలు తీసుకొని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఎం. రిలీఫ్ పండ్ చెక్కులు పంపిణీ



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 31)ః పేద ప్రజల ఆరోగ్యాలకు సి.ఎం. రిలీఫ్ పండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపల్‌కి చెందిన జోన్నాద శ్రీలత, పుప్పాలగూడ వాసి రేణుకలు గత కోంత కాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పోందుతుండగా చికిత్స నిమిత్తం సిఎం. రిలీఫ్ పండ్‌కి అప్లై చేసుకొగా ఇరువురికి 60వేల రూపాయలు మంజూరు కావడంతో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ భాదితులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా భాదితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మర్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధొలు శ్రీరాములు, సినియర్ నాయకులు పిట్టల సత్యనారాయణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రవణ్‌కుమార్, విజయ్‌రెడ్డి, సంపత్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టానికి కృషి చేయాలి





జిల్లేడు చౌదరి గూడ,జనవరి31: మండలంలో బీజేపీ పటి ష్టానికి కృషి చేయాలని చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చా సుధాకర్ రావు తెలిపారు. మండల అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాజును శుక్రవారం సన్మానించారు. కార్య క్రమంలో కొనేరి శ్రీనివాస్, గూడ స్వామి, బోయ కుర్మయ్య పాల్గొన్నారు.

## వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణ చర్యలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారము కల్లెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, ఏంపిఓ లు,, మున్సిపల్ కమిషనర్లు అధికారులు, రురల్ వాటర్ సప్లై విభాగం అధికారులు, డిఇలు, ఇఇలు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని ద్రుష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోతున్న నేపథ్యంలో వాటిని పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, అదనపు ట్యాంకర్లను సిద్ధంగా ఉంచి, నీటి అవసరాన్ని తీర్చాలన్నారు. ప్రతి మండలంలో నీటి నిల్వలను అంచనా వేసి నివేదిక ఇవ్వాలని,అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్బంగా మండలం వారిగా మండలంలో ఎన్ని పైప్ లైన్ లు ఉన్నాయి, పని చేస్తున్నాయా, ఏమైనా సమస్యలున్నయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలం మరియు పట్టణంలలో ఉండే పైపు లైన్లు, బోర్లు పని తీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్‌లు లీకేజీ ఉంటె వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సంబదిత అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని,వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎంఅండ్‌ఎచ్‌ఓ వెంకట రావణ, మిషన్ బగీరథ అధికారి చల్మా రెడ్డి, ఎంపీడీవోలు, వికారాబాద్, తాండూర్, పరిగి, కోడంగల్ మున్సిపల్ కమిషనర్‌లు, సంబదిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వెంకటాపూర్‌తాండలో నేటి నుంచి శ్రీ జగదాంబ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

● నేటి నుంచి 4వరకు కొనసాగనున్న వేడుకలు ● ఆలయ ట్రస్టు చైర్మెన్,డిసిసిబి డైరెక్టర్ ఎన్.కిషన్ నాయక్



వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 31)ః నేటి నుంచి 4 వరకు శ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ ట్రస్ట్ ఛైర్మన్,డిసిసిబి డైరెక్టర్ ఎన్.కిషన్ నాయక్ తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని వెంకటాపూర్ తండాలో వెలసిన శ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.




## ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో

# మహిళలకు పెద్ద పీట వేస్తుంది

● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ● తాండూరు మండలానికి చెందిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ● 88 మంది లబ్ధిదారులకు 88 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ.. ● ఇండోర్ స్టేడియం ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 31):తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళలకు అన్ని రకాలుగా పెద్దపీట వేస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన ప్రజా భవన్‌లో లబ్దిదారులకు కల్యాణాలక్ష్మి,షాదీ ముభాకర్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం తాండూరు మండల పరిధిలోని అంతారం గ్రామ సమీపంలో రెండు కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన స్పోర్ట్స్ స్పిరిట్‌తో యువత ముందుకు సాగాలని ప్రభుత్వం స్టేడియంని ఏర్పాటు చేసిందని, దీనిని వినియోగించుకోవాలని సూచించారు..విద్యార్థి దశ నుండి స్పోర్ట్స్ లో నైపుణ్యాన్ని కనపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్, తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జె.నాగప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ ధారాసింగ్,ఉత్తం చంద్, చెంగోల్ యువ నాయకులు,రాము,రామచంద్రారెడ్డి, ప్రవీణ్ గౌడ్, హరీశ్వర్ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, మల్ రెడ్డి, కేకే గోపాల్, పండరి, డిప్యూటీ ఈ ఈ రాజు, ఏ ఈ,శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ,షాదీముభాకర్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బిఎంఆర్.



ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బిఎంఆర్.

# ఐయామ్ ఇన్ ఫీల్డ్!

మొదటిపేజీ తరువాయి...



ఉదయం 11 గంటల వరకు కార్యాలయానికి రాని ఎస్‌టిఓ అధికారి

ఉన్నతాధికారులకు కూడా సమాచారం తెలియడం లేదు. ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రశ్నిస్తే.. ఫీల్డ్లో ఉ న్నా వ ం ట ూ దా ట వే న్తున్నా ర నే వి వ ం ొ ్శ ల ం వినిపిస్తున్నాయి. మాదే ఆఫీసు మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం! మమ్మల్ని ఎవరేం చేయలేరు అన్న రీతిగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు సమయపాలన పాటించకపోవడం, అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అధికారులు ఉదయం10 గంటలకే విధులకు హాజరు కావాల్సి ఉండగా... అధికారులే సమయానికి రాకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది కూడా వారినే అనుసరిస్తున్నారన డానికి ఇదే నిదర్శనం. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే న వ ం య ం పా ల న న ం పాటించకపోవడం పూర్తిగా నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలుస్తోంది. ఇకనైనా సమయపాలన పాటించని ఉద్యోగులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు మారినా, కలెక్టర్లు మారినా, మేము మాత్రం ఇంతే ! మేమంతా లోకల్ అన్న రీతిగా కొనసాగుతున్నారు. ఉదయం వెళ్తే... ఇక్కడే పక్కనే వున్నాము వస్తున్నా... అని అనడం. ఒకవేళ అధికారులు సమయానికి వస్తే సంతకం పెట్టి బయటికి వెళ్లిపోవడం. ఎప్పుడు వెళ్లి అడిగినా ఫీల్డ్ వున్నారని సిబ్బంది సమాధానం చెప్పడం అలవాటుగా మారిపోయింది. ఇక వరుసగా సెలవులు వస్తే... వాళ్ళ వచ్చేది దేవుడికే ఎరుక. కొన్ని ఏళ్లుగా ఒకే కుర్చీలో కూర్చొని... మమ్మల్ని ఎవరూ ఏమి చేయలేరనే ధీమా ! ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయో అని కార్యాలయానికి వచ్చిపోయేవారు వాపోతున్నారు. ఇకనైనా పరిస్థితులు చక్కబడతాయో లేదో... వేచి చూడాల్సిందే....!



అందుబాటులో లేని పశుసంవర్ధక శాఖ అధికారి



అందు బాటులో లేని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి

## దాయర కుంట చెరువు రక్షణపై జేఏసీ కదలిక - తక్షణ చర్యలకు మున్సిపల్ హామీ



కీసర,మేజర్ న్యూస్ (జనవరి, 31): దాయర కుంట చెరువులో చెత్త వేయడాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం జేఏసీ అధ్యక్షుడు జయకుమార్ నాగారం మున్సిపాలిటీ మేనేజర్ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, “దాయర కుంట చెరువులో చెత్త వేయడాన్ని నిరోధించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటాం. చెరువును రక్షించేందుకు ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తామని, నిఘా పెంచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని” హామీ ఇచ్చారు.జేఏసీ అధ్యక్షుడు జయకుమార్ మాట్లాడుతూ, “దాయర కుంట చెరువు మన సంస్కృతికి, జీవన విధానానికి భాగం. కానీ, నిర్లక్ష్యం వలన ఇది మురికి చెరువుగా మారుతోంది. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసాం, కానీ సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు మా పోరాటం కొనసాగుతుంది. స్థానిక ప్రజలు, యువత, పర్యావరణ ప్రేమికులు అందరూ ముందుకు వచ్చి చెరువును పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలి” అని పిలుపునిచ్చారు. మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ, జేఏసీ బృందం పరిస్థితిని నిశితంగా గమనిస్తూ, అవసరమైతే మరింత కఠిన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది.

# సర్దార్ పాపన్న గౌడ్ పోరాటం భావితరాలకు ఆదర్శం

– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 31) సర్దార్ పాపన్న గౌడ్ పోరాట పట్టిన భావితరాలకు ఆదర్శమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని కాటమయ్య గుట్టపై సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో ఆయన ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న వారు కంటమేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి, రేణుక ఎల్లమ్మ, మైసమ్మ, నవగ్రహాలు, కౌండిన్య మహర్షి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాల ఆవిష్కరణ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు వేరు వేరుగా పాల్గొని ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమాలలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యాట నరసింహ, అనంతరెడ్డి, మంగ్లీ రాములు, వసుపుల శ్రీశైలం, శ్రీకాంత్, గుర్రం కేశవులు, గుజ్జుల మహేష్, జగన్, రచ్చ శ్రీరాములు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మైసయ్య, మానయ్య, నిర్మల శ్రీశైలం గౌడ్, మొక్తాల వెంకటయ్య, బీసీ సంఘాల నాయకులు జాజాల శ్రీనివాస్ గౌడ్, నాగేష్ గౌడ్, దుర్గయ్య గౌడ్, ఆలయ చైర్మన్ అల్లాజిగౌడ్, గౌడ సంఘం నాయకులు రవీందర్ గౌడ్, నిరంజన్ గౌడ్, కుమార్ గౌడ్, యాదయ్య గౌడ్, నారయ్య గౌడ్, బాలకృష్ణ గౌడ్, సైదులు గౌడ్, మట్ట వెంకటయ్య గౌడ్, వెంకటయ్య, రచ్చ శ్రీశైలం పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణం కోసం గద్దర్ పాటుపడ్డారు

తుక్కుగూడలో గద్దర్ జయంతి ఉత్సవాల్లో కేఎల్ఆర్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 31) : ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమం చేసి రాజ్యాధికారం సాధ్యమని భావించే గద్దర్ కాంగ్రెస్‌లో చేరారని కేఎల్ఆర్ అన్నారు.శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో గాయకుడు గద్దర్ జయంతి ఉత్సవం సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక బృంద కార్యక్రమంలో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమసమాజం అభివృద్ధి చెంది బీదత్వం లేని కుటుంబాలుగా మారాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.

ఓటుహక్కుతో మార్పు సాధ్యమని ఆఖరి జీవితంలో కాంగ్రెస్ లో చేరారని కేఎల్ఆర్ తెలిపారు.గద్దర్‌కు ఆరోగ్యం బాగోలేక పోతే ఆపరేషన్ కోసం వెంటనే ఆస్పత్రిలో జాయిన్ కావాలని సూచించినట్లు కిచ్చెన్న గుర్తు చేసుకున్నారు.ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గద్దర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించటం గొప్ప విషయమన్నారు కేఎల్ఆర్.

గద్దర్ మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ఎంఈవో కార్యాలయం కళకళ

- మండల విద్యాధికారి పురన్‌దాస్
- దాతలను సన్మానించిన ఎంఈవో, ఉపాధ్యాయులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 31): దాతల సహకారంతో మండల విద్యావనరుల కేంద్రం కళకళలాడుతుందని మండల విద్యాధికారి పురన్‌దాస్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనంతరం విద్యావనరుల కేంద్ర అభివృద్ధికి సహకరించిన దాతలను సన్మానించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి పురన్‌దాస్ మాట్లాడుతూ.... శిథిలావస్థకు చేరుకున్న చేవెళ్ల మండల విద్యావనరుల కేంద్రం దాతల సహకారంతో పూర్వవైభవం తీసుకురావడం జరిగిందన్నారు. చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల గ్రామ వాస్తవ్యులు తిరుపతిరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు హన్మంత్‌రెడ్డిల కృషితో భవనం కళకళలాడుతుందన్నారు. భవనానికి మరమ్మత్తులు, పెయింటింగ్ వేయడంతో పాటుగా అవసరమైన ఫర్నిచర్‌ను సమకూర్చడం జరిగిందన్నారు. అనంతరం దాతలు బండారు శైలజాఆగిరెడ్డి, సమతావెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాము ఎల్లప్పుడు ముందుంటామని, ప్రభుత్వ పాఠశాలలో మంచి నిష్టాతులైనటువంటి ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. పేద, బడుగు, బలహీన విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఖాజాపాషా మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సేవలు అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయ సంఘం డివిజన్ నాయకులు వెంకటయ్య, జిల్లా, మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు అక్బర్, మునీర్‌పాష, రాజశేఖర్, ప్రవీణ్, దయానందం, హరి, నర్సింలు, వెంకటేష్, మున్నూర్ రాజశేఖర్, శివానందం, దయానందం తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించు


గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 31):మహాత్మగాంధీ జయంతి సందర్భంగా, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు గురువారం జల్ పల్లి మున్సిపాలిటీలో గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందిస్తూ. ఓ మహాత్మా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు, జ్ఞానం ప్రసాదించు ఇచ్చిన హామీలు నెరవేర్చమని వినతి పత్రం అందజేసి, నిరసన తెలియజేశారు. అనంతరం సూర్ రెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నేటికి 420 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, హామీలు నెరవేరేవరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలేమోని నాగేష్ ముదిరాజ్, జామ రాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుంధుబి మోగించాలి

★నర్సప్పగూడ మాజీ సర్పంచ్‌కు సి.ఎం. రేవంత్‌రెడ్డి దిశానిర్ధేశం



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 31):స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుంధుబి మోగించాలని నంది గామ మండలం నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణకు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈమేరకు శుక్రవారం షాద్‌నగర్ నియోజకవర్గం మొగిలిగిద్ద గ్రామానికి విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కావలి కృష్ణతో కరచాలనం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే శంకర్ అదుపు ఆజ్ఞలో పనిచేసి విజయ ప్రభంజనం సృష్టించాలని మాజీ సర్పంచ్ కావలి కృష్ణకు దిశా నిర్దేశం చేసినట్లు మండల కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు.

# అరెస్టులతో భయపడం ఎస్సివర్గీకరణ కోసం పోరాటం చేస్తాం

కొందుర్గు ఎమ్మార్పిఎస్ నాయకులు అరెస్టు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 31) : ఎమ్మార్పిఎస్ నాయకులు అరెస్టులతో భయపడం ఎస్సివర్గీకరణ కోసం పోరాటం చేస్తాం అని మండల అధ్యక్షులు ఆనేగాళ్ళ ఆనంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పిఎస్ పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల150 వార్షికోత్సవం సందర్భంగా వస్తున్న నేపథ్యంలో కొందుర్గు ఎమ్మార్పిఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. దీంతో ఎమ్మార్పిస్ నాయకులను అదుపులోకి తీసుకున్న వారు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ, తొండుపల్లి దర్శన్ మాదిగ, చెరుకుపల్లి మాదిగ, యాదయ్య మాదిగ ప్రశాంత్ మాదిగలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు పోలీసులు తరలించారు.

# రిజార్వాయర్ నుండి నీటిని సరఫరా చేయాలి..



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 31): రిజర్వాయర్‌ని నింపి ప్రజలకు నీటిని సరఫరా చేయాలని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని శుక్రవారం అల్కాపురి రోడ్ నెంబర్ 4లో గల మున్సిపల్ స్పోర్ట్స్ పార్క్‌లో గల జలమండలి 2.5 ఎం.ల్.డి. కృష్ణారెడ్డి కాలనీలో రిజర్వాయర్‌లను పూర్తి అయినను వాడుకలోకి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రానున్న వేసవి కాలంలో ఇక్కట్లు తప్పవని అన్నారు. ప్రజలకు మేలు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చినా పట్టించుకొవడం లేదని అధికారులు త్వరలో నీటి సరఫరా జరపకపోతే త్వరలో ధర్నాకి దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, వర్కింగ్ ప్రసిడెంట్ కుంభగళ్ల ధన్‌రాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్‌లో క్రమశిక్షణ పాటించాలి

- లేకపోతే యాక్సిడెంట్‌లు, ట్రాఫిక్ జాంలు సంభవిస్తాయి
- డ్రంక్ అండ్ డ్రైవ్ ఎల్లప్పుడూ ప్రమాదమే
- రోడ్డు భద్రతా నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని
- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



బైక్ నడిపిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్‌జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః రోడ్డు భద్రతా నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం వికారాబాద్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఉపయోగంపై అవగాహన, బైక్ ర్యాలీ స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో సభాపతి మాట్లాడుతూ.... మంచి రోడ్డు సౌకర్యం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతయాన్నారు. రోడ్లు అభివృద్ధికి ప్రతీకలని, ప్రపంచంలో అమెరికా తరువాత అత్యధికంగా రోడ్ల వ్యవస్థ ఉన్నది భారతదేశంలోనే అన్నారు. మారిన ఆధునిక కాలంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఇప్పుడు ప్రతి ఇంట్లో బైక్, కారులు ఉండడం సహజమని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా రోడ్లను బాగా విస్తరిస్తున్నాయని, సింగిల్ రోడ్డు డబుల్ రోడ్డుగా, డబుల్ ను ఫోర్ లైన్ గా, ఎక్స్ ప్రెస్ రోడ్లుగా విస్తరణ చేస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని దీనికి కారణం వాహనం నడిపే వారి నిర్లక్ష్యమే ఆయన తెలిపారు. వేగంగా నడపడం ముఖ్యం కాదని అప్రమత్తంగా, నిబంధనలు పాటిస్తూ నడపక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రోడ్లు ఎంత పెద్దగా ఉన్నా డ్రైవింగ్‌లో క్రమశిక్షణ లేకపోతే యాక్సిడెంట్ లు, ట్రాఫిక్ జాంలు సంభవిస్తాయని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఎల్లప్పుడూ ప్రమాదమే, వాహనం నడిపే వారితో పాటుగా రోడ్డు మీద వెళ్ళే ఇతరులకు కూడా ప్రమాదాలు జరగుతాయని, గత కొన్ని సంవత్సరాలుగా సెల్ ఫోన్ డ్రైవింగ్ తో యాక్సిడెంట్ లు బాగా జరుగుతున్నాయని ముఖ్యంగా యువకులు ఫోన్ మాట్లాడుతూ, వాట్సప్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్లు లు చూస్తూ ఏకాగ్రత లేక యాక్సిడెంట్ లకు గురవుతున్నారని అన్నారు. యాక్సిడెంట్ అంటే అది ఒక వ్యక్తికి సంబందించినది కాదు అది ఆ కుటుంబంపై ప్రభావం చూపుతుంది, పూడ్చలేని బాధ, కష్టంని స్పీకర్ పేర్కొన్నారు. యూరప్, అమెరికా వంటి దేశాలలో ప్రమాధాలు తక్కువగా జరుగుతాయి, కారణం అక్కడ డ్రైవింగ్ చేసేవారు నిబందనలను ఖచ్చితంగా పాటిస్తారని, మన దేశంలో కూడా రోడ్డు నియమాలు, ట్రాఫిక్ రూల్స్ ఉన్నాయి. అయితే మనవాళ్ళు సరిగ్గా పాటించడం లేదని ,టూ వీలర్ నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్ దరించాలని స్పీకర్ సూచించారు. సర్వే ప్రకారం బైక్ ప్రమాదాల మరణాలలో 70 శాతం తలకు దెబ్బ తగలడంతోనే మరణిస్తున్నారని, హెల్మెట్ వాడితే ఈ మరణాలను తగ్గించవచ్చని అదేవిదంగా కారు నడిపే వ్యక్తే కాదు కారులో ప్రయాణిస్తున్న అందరు సీట్ బెల్ట్ లు దరించాలన్నారు. సీట్ బెల్ట్ దరిస్తే కారు యాక్సిడెంట్ కు గురైనా, బోల్తా పడినా వెంటనే ఎయిర్ బెలూన్ లు తెరుచుకుని అందులోని వారిని రక్షిస్తాయాన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి భాద్యత అని అప్పుడే ప్రమాధాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లు అవగాహన సమావేశ అనంతరం స్వయంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా అధికారి వెంకట్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, ఆర్డీవో వాసు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో మెలగాలి

- విద్య సంక్షేమ మౌలిక వసతుల కార్పోరేషన్ ద్వారా మంజూరైన రూ.54 లక్షలతో నాలుగు అదనపు గదుల శంకుస్థాపన
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

అలరించిన నృత్యరూపకం



అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

యాలాల్ మేజర్ న్యూస్ (జనవరి 31)ః మండలంలోని అగ్గనూర్, యాలాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి విద్య సంక్షేమ మౌలిక వసతుల కార్పోరేషన్ ద్వారా మంజూరైన రూ.54 లక్షలతో నాలుగు అదనపు గదుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపన చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన విద్యార్థులు,నాయకులు.పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన అగ్గనూర్ విద్యార్థులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా చక్కటి ప్రదర్శన చేశారని కొనియాడారు.క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు,విద్య అన్నింటిలో అగ్గనూర్ విద్యార్థులు ప్రతిభా కనబర్చడం హర్షించదగ్గ విషయమని అన్నారు.నేటి విద్యార్థులు మార్కులు, పరీక్షల కోసం కాకుండా జ్ఞానం సంపాదించే విధంగా విద్యార్థులు కృషి చేయాలి. ప్రతి విద్యార్థి ఏదో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలి. జన్మనిచ్చిన తల్లిదండ్రులను,చదువు నేర్పిన గురువులను,పెద్దలను గౌరవించడం విద్యార్థులు విధిగా అలవాటు చేసుకోవాలి. రాష్ట్రంలో ప్రజా పాలనలో విద్యకు పెద్దపీఠ వేశాం.యాలాల్ మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించారు. సంక్షేమ హాస్టళ్లు విద్యార్థులకు మెస్ కాస్మోటిక్స్ చార్జీలు పెంచారు. ప్రభుత్వ పాఠశాలలో గల పలు సమస్యలను దశలవారీగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కార్యదర్శి కర్ణం పూరషోత్తంరావు, తాండూర్ మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి, డిసిసిబి వైస్ చేర్మెన్ రవి గౌడ్, యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ కో అప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ విరేశం, హన్మంత్ ముదిరాజ్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్, గ్రామస్తులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## హత్యా కేసులో నిందితునికి జీవిత ఖైదు

- జిల్లా ఎస్పీ ఐ.నారాయణ




వికారాబాద్‌జిల్లా ప్రతినిది,మేజర్‌న్యూస్ (జనవరి 31)ః హత్యా కేసులో నిందితునికి జీవిత ఖైదు శిక్ష వేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఐ.నారాయణ పేర్కొన్నారు. 2023 సంవత్సరం లో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరంలో నిందితునికి జీవిత ఖైదు, రూ. 1000 జరిమానా, నేరస్థుడు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 6 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి.

2023 సంవత్సరంలో తాదూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాం పేట్‌లో నివాసం ఉండే బార్యభర్తలలో (బార్య అనసూయ మృతురాలు)ను భర్త మ్యాతరి శాంత కుమార్ తాగి వచ్చి కొట్టి చంపినాడు అని మృతురాలి అన్న మొంగరగని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తాండూర్ టౌన్ ఇన్స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి గారు కేసు నమోదు చేయగా, ప్రస్తుత తాండూర్ ఎస్‌హెచ్‌ఓ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న గౌరవ డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి నిందితుడు మ్యాతరి శాంత్ కుమార్ కు జీవిత ఖైదు మరియు 1000 రూపాయల జరిమానా, నేరస్థుడు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 6 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః దోమ మండలపరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన విజయభాస్కర్ గౌడ్ కుమారుడు జయంత్ గౌడ్-సంధ్యా రాణి వివాహం షాద్నగర్‌లోని ఏవీ కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి పరిగి షాద్నగర్ మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి,అంజయ్య యాదవ్,డీసీసీబీ మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి,దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు.

## ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 31)ః అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన కలం, గళం ద్వారా పోరాడిన మహా గాయకుడు గద్దర్ అని తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల కొనియాడారు. శుక్రవారం జిల్లాలోని భూదేవి నగర్, అల్వాల్‌లోని మహా బోధి విద్యాలయం లో గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ అగ్రగామిగా నిలిచారని, తన పాటల ద్వారా ప్రజలలో చైతన్యం నింపారని ఆమె అన్నారు.ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి కళాకారులు గద్దర్ పాటలను ఆలపించి వేడుకలకు మరింత ఉత్సాహం తీసుకువచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని స్థాపించిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గద్దర్ సతీమణి విమల, కుమారుడు సత్యం పాల్గొని గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు.



# పత్తాలేని ఏఈవో.. నిర్మానుష్యంగా ఆరుట్ల రైతు వేదిక

- పత్తాలేని వ్యవసాయ అధికారులు
- దరఖాస్తు ఫారంతో రైతు వేదికకు వచ్చిన రైతులు
- ఏఈవో లేకపోవడంతో ఖాళీ కుర్చీకి దరఖాస్తు ఫారంను అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 31) : గత ప్రభుత్వం సమున్నత లక్ష్యంతో చేపట్టిన రైతు వేదికలు చాలా చోట్ల ఉత్సవ విగ్రహాలుగా మారాయి. వ్యవసాయ అధికారులను కలవాలంటే మండల కేంద్రానికి వెళ్లాల్సిన పని లేకుండా గ్రామీణ ప్రాంతాల్లోనే రైతువేదికలు నిర్మించి, అక్కడికే ప్రతి రోజు వ్యవసాయ అధికారులు వచ్చేలా గత ప్రభుత్వం చర్యలు తీసుకునేది. కానీ నేటి ప్రభుత్వ హయంలో చాలా చోట్ల వ్యవసాయ అధికారులు రైతు వేదికలకు వెళ్లడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు.

మండలంలోని ఆరుట్ల రైతు వేదికలో ఏఈవో అందుబాటులో లేకపోవడంతో ఆ గ్రామ రైతులు ఆందోళన చెందుతున్నారని, బీఆర్ఎస్ గ్రామ అద్యక్షుడు పున్నం రాము తెలిపారు. రైతు భరోసా పథకానికి రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడానికి కూడా అధికారులు రైతు వేదికలో అందుబాటులో లేకపోవడంతో రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారని, రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి శుక్రవారం వరకే అవకాశం ఉండటంతో కొంతమంది రైతులు దరఖాస్తు ఫారమ్‌లతో రైతువేదికకు రావడంతో ఏఈవో అందుబాటులో లేకపోవడంతో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ఏఈవో కుర్చీకి వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారులు ఒత్తిడి చేసినప్పుడు మాత్రమే అప్పుడప్పుడు రైతు వేదికలు తెరిచి కొంత సేపు మాత్రమే ఏఈవోలు ఉంటున్నారని రాము ఆరోపించారు. రైతువేదికల్లో వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటే వారికి రైతుల సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంటుందన్నారు. మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికల్లో మాత్రం తనిఖీలు ఉంటాయనే ఆలోచనతో కొంత వరకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటున్నా, మారుమూల గ్రామాల్లో తనిఖీలు ఉండవని క్షేత్రస్థాయి అధికారులు మొక్కుబడిగా వచ్చిపోతున్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి ఆరుట్ల రైతు వేదికలో అందుబాటులో లేని ఏఈవోపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బైకని మహేందర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష, జీఎంపీఏస్ చైర్మెన్ చిందం జంగయ్య, సీనియర్ నాయకులు లాలగారి జంగయ్య, బర్మాల వెంకటేష్, పొలమోని శ్రీకాంత్, కందాల రాజు, అడేపు బాలరాజ్, అనంగల్ల వేణు, నూతనగంటి రాము, రైతులు పెద్దులు, అరిగే కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## బీజేఎంసీ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయ భవనాన్ని ఈ నెల 6 వ తేదీన ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన నూతన భవనాన్ని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్రతో కలిసి పరిశీలించారు. ఏర్పాటపై సమీక్షనిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని 2.07 ఎకరాల విస్తీర్ణంలో జీప్లస్ 1 అంతస్తుతో రూ.1282 లక్షలతో ప్రజల సౌకర్యార్థం నాణ్యమైన కార్యాలయ భవనాన్ని అందుబాటులోకి తేనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




## చంద్రాయన్‌పల్లిలో ఘనంగా ఉర్సు గంధం ఉత్సవాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామసమీపంలోని హజరత్ తానేషహావళి రహమతుల్లా 44వ ఉర్సు గంధం ఉత్సవాలు గత రెండు రోజుల నుండి ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతియేటా ఈ గ్రామంలో ఉర్సు గంధం ఉత్సవాలను గ్రామస్థులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు దర్గావద్దకు తరలివచ్చి ఘనంగా జరుపుకుంటారు. ఫిబ్రవరి 1వరకు నిర్వహించే ఉర్సు గంధం ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి 10గంటలకు గంధం జండాను దర్గాకు చేర్చి ఫాతెహ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన ఫాతెహకవాలి, చాదర్‌గుల్ కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడుసు తానయ్య, స్థానిక నాయకులతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉర్సు గంధం నిర్వాహకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 1న ఉత్సవాల ముగింపులో భాగంగా ఉదయం 10గంటల నుండి భక్తులు దర్గాలో పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గడుసు తానయ్య (అక్తర్) గడుసు విష్ణు, గడుసు రాజు, గడుసు తానయ్య, గ్రామస్థులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## బంజారా సేవా సంఘం వార్షికోత్సవాలు

★లేనిన్ నగర్ సేవాలాల్ మహారాజ్ జెండా ఆవిష్కరణ

★బంజారా కార్యకర్తలు, నాయకులు రక్తదానం



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 31):పలు ప్రాంతాలలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ ఆధ్వర్యంలో సచివాలయం దగ్గర ప్రతి తండాలోనూ ప్రతి కాలనీలోనూ బంజారాలు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జెండా కార్యక్రమాన్ని ఆవిష్కరించమని పిలుపు మేరకు అదేవిధంగా బంజారాలు బంజారా జాతి గొప్పతనం చాటి చెప్పేలా అన్నారు. దేశవ్యాప్తంగా బంజారాలు కోరుతున్న ప్రధానమైన డిమాండ్లు ఎనిమిదవ షెడ్యూల్ గోరు బోలిని చేర్చాలని ఢిల్లీలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మహారాజు జయంతిని అంగరంగ వైభవంగా జరుపాలి ప్రభుత్వ సంస్థలకు ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. రామ్ రాజ్ మహారాజ్ కి భారతరత్న ఇవ్వాలని తదితర సంఘం పెద్దల డిమాండ్లను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది బంజారా ప్రముఖులు తోపాటు మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, ఇంద్రావత్ రవి నాయక్, జాతి పెద్దలు శంకర్ నాయక్ ప్రొఫెసర్, బాలు నాయక్, భజన్ నాయక్, నిరంజన్ నాయక్, బాండోత్ శంకూర్ నాయక్, అతిరం నాగరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు చేవెళ్లలో ఉచిత మెగా వైద్య శిబిరం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 31): నేడు చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి (ఎంఎస్.ఆర్థోపెడిక్స్) శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈవైద్య శిబిరం బాలుర పాఠశాల సమీపంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉంటుందన్నారు. టీఎక్స్ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ శిబిరంలో అన్ని రకాల రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర వైభవంగా నిర్వహించాలి

★ప్రతి మతాన్ని సాంస్కృతి సంప్రదాయాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్


★గరిగుట్ట పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 31):ప్రతి మతాన్ని సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలో అతి పురాతన, ప్రాచీనమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని శుక్రవారం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 8 నుండి నిర్వహించే గరిగుట్ట పెద్దమ్మతల్లి బోనాల జాతర వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాట్లను చేయాలని మున్సిపల్ కమిషనర్ సహా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి, ఆలయ పూజారి కరన్ కోట్ విటల్ బాబా, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్లు బుడమల యాదగిరి, కె లక్ష్మీనారాయణ, పందెం కొండల్ యాదవ్, దూడల సుధాకర్ గౌడ్, మసున రవికుమార్, నవీన్ గౌడ్, నవాజ్, శ్రీనివాస్, బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా నిరతి తో సేవలు అందించాలి....

– టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 31) గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవా నిరతి తో సేవలు అందించాలని టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము శ్వేత దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం ఆప్టికల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిరుపేదలు ఆర్థిక స్తోమత లేక వైద్యానికి దూరంగా ఉంటున్నారని అలాంటి వారికి సేవా నిరతి తో సేవలు అందించి వారి ఆదరాభిమానాన్ని చురగొనాలని కోరారు. తద్వారా సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయనను నిర్వాహకులు పాపిశెట్టి రాము శ్వేతా దంపతులు సన్మానించారు. కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ గౌడ్, అభినవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, మల్లేష్ నాయక్, కృష్ణ యాదవ్, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మాన మహోత్సవం




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలోని ఎంఆర్‌సీలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న చిలుముల మధుసూదన్‌ను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సన్మానించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో తక్షణ న్యాయం

● విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఛైర్మన్ బక్కి వెంకటయ్య





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 31): ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అణచివేతకు గురైన కేసులను మానవీయ కోణంలో ఆలోచించి, ఒత్తిడులకు తలొగ్గకుండా న్యాయం అందించాలి అని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో జరిగిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

**తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం :**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై వేగంగా దర్యాప్తు చేపట్టి, బాధితులకు తక్షణ న్యాయం అందించాలి.పౌరహక్కుల రక్షణ చట్టం (పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (పీవోఏ) అమలులో ఎలాంటి రాజీపడకుండా చర్యలు తీసుకోవాలి.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేసి విచారణ దశలోనే బాధితులకు నష్టపరిహారం అందించాలి.కేసులు పెండింగ్ లేకుండా చూడాలని, అవసరమైతే సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలి.బాధితులపై ఒత్తిడులు వస్తే పోలీసులు, ఇతర శాఖలు అండగా నిలవాలి.

**అట్రాసిటీ కేసులు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఏర్పడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేసులు నమోదైన వెంటనే వేగంగా దర్యాప్తు ప్రారంభించి, త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.

**భూసమస్యలపై 15 రోజుల్లో నివేదిక:**

జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ, కమిషన్ సూచనలను అమలు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ భూసమస్యలపై పూర్తి నివేదికను 15 రోజుల్లో అందజేయాలని ఆర్డీఓలు, తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు.


**వినతుల స్వీకరణ :**

అనంతరం ప్రజల వినతులను స్వీకరించిన ఛైర్మన్, వాటి పరిష్కారంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డీసీపీలు కోటిరెడ్డి, పద్మజారెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, విజిలెన్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంజిపల్లి తాండాలో బాలల దినోత్సవం



గంజిపల్లి తండా పాఠశాలలో బాలల దినోత్సవంలో పాల్గొన్న విద్యాధికారి వెంకట్



రికార్డులను పరిశీలిస్తున్న విద్యాధికారి వెంకట్.

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 31): దోమ మండల పరిధిలో ని గంజిపల్లి తండా పాఠశాలలో బాలల దినోత్సవం లో విద్యాధికారి వెంకట్ కిష్టాపూర్ కాంప్లెక్స్ లాల్య నాయక్ పాల్గొన్నారు. తదనంతరం విద్యాధికారి గంజిపల్లి, పీర్ల గుట్ట, చెర్ల తండా పాఠశాలలను సందర్శించిఎఫ్ 1,ఎఫ్ ఏ 2,ఎస్ ఏ 1,ఎఫ్ ఏ 3 ఆన్లైన్ ఎంట్రీ 100%, ఎఫ్ ఎల్ ఎన్ - బేస్ లైన్ ఎల్ ఐ పి , మిడ్ లైన్ ఆన్లైన్ ఎంట్రీ 100% కంప్లిట్చెయ్యాలి,అపార్ఐ డి జనరేషన్ పూర్తి చెయ్యాలి ,ఏ ఏ పి సి పెండింగ్ వర్క్ సమాచారం (ఓ ఎస్ సి )బడి బయటి పిల్లల సమాచారం మీ స్కూల్ లో నెల నుండి బడికి రాని విద్యార్థుల డిటైల్స్ టాయిలెట్ లేని స్కూల్ ,కంపాండ్ వాల్, కిచెన్ షెడ్ వివరాలు యూ డైస్' లో స్టూడెంట్స్ మాడ్యూల్ టీచర్స్ మాడ్యూల్ స్కూల్ ప్రొఫైల్ పూర్తిచేయడం,యం డి యం మెస్సేజ్ రోజు వారిగా పంపాలి రాగి జావా,యం డి యం మెనూ ఫాల్లో చేయడం,సి గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలి, ప్రశాస్త్ అప్ పూర్తి చేయడం టీ ఎల్ ఎం తో విద్య బోధన చెయ్యాలి,తదితర అంశాలు గురించిఆయా ప్రధానోపాధ్యాయులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు లాల్య నాయక్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, కాంప్లెక్స్ సీఆర్ పీ రెడ్యా నాయక్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

● సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము గొప్ప విషయం ● జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి



సన్మానిస్తున్న ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 31): సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము గొప్ప విషయం అని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి అన్నారు. పదవి విరమణ పొందుతున్న సబ్ ఇన్స్పెక్టర్లు (ఎస్ఐలు) మీర్ ఫయాజ్ అలీ, జీవరత్నంల పదవి విరమణ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతో సత్కరించి భాజా భజయింత్రులతో ఘనంగా ఏర్పాటు చేశారు. పదవి విరమణ పొందుతున్న మీర్ ఫయాజ్ అలీ, జీవరత్నం లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్ గా భర్తీ అయి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ మరియు ఎస్ఐలుగా పదోన్నతి పొంది పోలీస్ డిపార్ట్మెంట్ నందు పలు పోలీస్ స్టేషన్స్ లలో పలు రకాలుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పక ఉంటుంది, ఇద్దరు అధికారులు విధుల పట్ల అంకిత భావముతో ఉండి వారి యొక్క పూర్తి సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్స్ లేకుండా, సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయం,పోలీస్ డిపార్ట్మెంట్ నందు పని చేస్తూ రిటైర్మెంట్ అయిన అధికారులు కూడా పోలీస్ కుటుంబం లో భాగమే, పదవి విరమణ పొందిన అధికారులకు ఏదైనా అవసరం ఉన్న నేరుగా సంప్రదించి మాట్లాడాలని, సుదీర్ఘ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ నందు విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అని, ఇకముందు అధికారులు తదుపరి జీవితమును కూడా తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషలతో గడపలని, పోలీసు శాఖ నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను అందించడం జరుగుతుంది అని, పదవి విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏఓ జ్యోతిర్మని, ఏఆర్ డిఎస్పి వీరేష్, డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు, పిసిఆర్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ లు,ఎస్ఐలు, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్, డిపిఓ సిబ్బంది మరియు పదవి విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు, బందుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



సోలార్‌ప్లాంట్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కొడంగల్, జనవరి 31 (మేజర్ న్యూస్) : కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామ శివారులో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ స్థలాన్ని పరిశీలించారు. సర్వే నెం.151లో స్థలాన్ని పరిశీలించి సౌర విద్యుత్ ప్లాంట్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వారు తెలిపారు. అనంతరం రుద్రారం గ్రామ పంచాయతీ లో నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ప్రవీణ్, ఆర్ఐ రాఘవేందర్, ఏపీయం వెంకన్న, సర్వేయర్ మహేశ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామస్థులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గాకు దారి కోసం తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, జనవరి 31 (మేజర్‌న్యూస్): కొడంగల్ పట్టణ శివారులోని కోస్గి రోడ్డులో గల షేక్ సాహెబ్ దర్గాకు దారి లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌కు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెం.888, 889 వెనక భాగంలో షేక్ సహాబ్ దర్గా ఉందని, ఇటీవలే ఓ వ్యక్తి అట్టి భూమిని కొనుగోలు చేయడంతో దర్గాకు వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. సర్వే నెం.888, 889లలో సర్వే చేయించి దర్గాకు వెళ్లేందుకు దారి కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం, హాదీ, సయ్యద్ ఖైరత్ అలీ ఖాద్రి, ఎండీ.ఖాసీం, షబ్బీర్ అలీ, అహ్మద్‌ఖాన్, సయ్యద్ ఇసాక్‌పాష, జాహేద్‌హుసేన్, వాహేద్ రజ, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ ఖాదర్, నిసారుల్లాఖాన్, సయ్యద్ అబ్దుల్ రహేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్తూరులో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

● అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన తహశీల్దార్ వెంకట నరసింహారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తాసిల్దార్ వెంకట నరసింహ రెడ్డి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి, 31):

మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు చింతలపల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, దళిత, గిరిజనుల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వాటిని సమర్థంగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జినోమ్ వ్యాలీ తుర్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల శిల్ప యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ జైపాల్, పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్, ఆర్ఐ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేస్తాం...

● శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



కోటలగూడెం తార్ రోడ్ సి సి రోడ్లు శంకుస్థాపన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 31): ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ మండలంలో శుక్రవారం 8 కోట్ల 43 లక్షల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గ్రావించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 80 లక్షల వ్యయంతో దన్నారం నుండి కామారెడ్డిగూడ బిటి రోడ్డు శంకుస్థాపన, కామారెడ్డి గూడలో 13 లక్షలతో సీసీ రోడ్డు, పీరంపల్లిలో 25 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్రారంభం, కొటాలగూడెం 40 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం మరియు 195 లక్షలతో పిడబ్లుడి రోడ్డు నుండి కోటలగూడ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 450 లక్షలతో కొత్తగూడ నుండి లాల్ సింగ్ తండా బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 35 లక్షలతో చేపట్టిన సిద్దులూర్ సీసీ రోడ్డు ప్రారంభం, మురుగు కాలువల నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో సభాపతి మాట్లాడుతూ... ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ.. ప్రజలకు సేవ చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ



సిద్దులూర్ సి సి రోడ్లు ప్రారంభం

సంక్షేమ పథకాలు వర్తింప చేస్తానని స్పీకర్ అన్నారు. పీరంపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన స్పీకర్ చేతుల మీదుగా తమ్మలి సత్యనారాయణ ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, ప్రత్యేక అధికారులు ప్రసన్నలక్ష్మి, కల్పన, పంచాయతీ కార్యదర్శులు రుక్మిణి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు అభివాదం చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

# పైలట్ గ్రామానికే రైతు భరోసా..?

● మిగతా గ్రామ రైతుల్లో మొదలైన ఆందోళన
● మిగతా వారికి ఎప్పుడన్నదానిపై స్పష్టత కరువు




లింగంపల్లి గ్రామపంచాయతీ భవనం

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 31) : తెలంగాణ రాష్ట్రంలో నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన విషయం అందరికీ విధితమే.. మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా లింగంపల్లి గ్రామపంచాయతీని పైలట్ గ్రామంగా ఎన్నుకొని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంక్షేమ పథకాలను ప్రారంభించారు. లింగంపల్లి గ్రామంలో గ్రామసభ ద్వారా రైతు భరోసా పథకం కింద 379 మంది రైతులను లబ్దిదారులుగా గుర్తించారు.

లబ్దిదారులకు సోమవారం ఎకరాకు రూ. 6వేల చొప్పున రూ. 42,14,130 రైతుల ఖాతాల్లో జమ చేయబడ్డట్టు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఒక్క గ్రామానికే రైతు భరోసా రావడంతో మిగిలిన గ్రామాలకు చెందిన రైతులు అసహనం వ్యక్తం చేయడంతో పాటు.. ఆందోళన చెందుతున్నారు.

మిగతా గ్రామాల రైతులకు రైతు భరోసా అందేనా? లేదా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు యాసంగి పంట సాగు మొదలు కావడంతో రైతు భరోసా కోసం మిగతా గ్రామాల రైతులు ఎదురుచూ డక తప్పని పరిస్థితి మండలంలో నెలకొంది. మండల వ్యవసాయ అధికారి కృష్ణమోహన్‌ను వివరణ అడగా మండలంలో అందరి రైతులకు త్వరలోనే రైతు భరోసా అందుతుందని తెలిపారు.

# నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మోడల్ హౌస్‌కు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 31 )అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 60 గజాలలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ కు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, పథకాలు అందలేదని ప్రజలు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో పథకాలు అందిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, ఎంపీడీవో కుసుమా మాధురి, తహసిల్దార్ లలిత, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, యాట నరసింహ, అనంతరెడ్డి, పర్వతాలు, మానయ్య, శ్రీశైలం, శ్రీకాంత్, మైసయ్య, వెంకటయ్య, నరేష్ నాయక్, ధనుంజయ, ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అధికారులు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

● గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూర్ చేయాలని వినతి




సీఎం రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, జనవరి 31 (మేజర్ న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, ఆర్.ఆనంద్‌రెడ్డి, సత్యపాల్, గోపాల్‌రెడ్డి తదితరులు శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూర్ చేయాలని కోరినట్లు తెలిపారు. కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ, రుద్రారం తదితర గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూర్ చేయాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అన్నీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, తండాను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఎం తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లు వరం

● ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31) : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్‌అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన కాళికనగర్‌కు చెందిన యాదయ్యకు రూ.60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరయ్యాయి. ఈ మేరకు చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఉన్న పేదలకు మెరుగైన వైద్యం చేయించుకోవడానికి సీఎం సహాయ నిధి నుంచి భారీగా సహాయం అందుతుందని తెలిపారు. దీని ద్వారా మంచి వైద్యానికి ఆర్థికంగా సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్, సీనియర్ నాయకులు బుర్ర సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో నానావత్ రెడ్యా నాయక్‌ను సన్మానించి జ్ఞాపిక బహుకరణ కేటీఆర్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 31) : పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా నానావత్ రెడ్యా నాయక్ ఐదేళ్ల పదవి కాలం పూర్తి చేసుకోవడంతో శుక్రవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ మేరకు రెడ్యా నాయక్ మాట్లాడుతూ కేటీఆర్ చేతుల మీదుగా సన్మానం పొందడం ఆనందంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో అధికార పార్టీ ప్రజా వ్యతిరేఖ విధానాలు ప్రజలోకి తీసుకవెళ్ళే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# ఆర్టీసీ బస్సులలో దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్...

● రద్దీ ప్రయాణాలే టార్గెట్...
● కేసు వివరాలు వెల్లడించిన పరిగి డీఎస్పీ శ్రీనివాస్


కేసు వివరాలు వెల్లదీస్తున్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్.

పరిగి, మేజర్ న్యూస్ (జనవరి 31)ః బస్టాండ్‌లో ప్రయాణికులు రద్దీగా ఉన్న సమయం చూసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న మహిళను అరెస్టు చేశారు. కేసుకు సంబంధించి శుక్రవారం పరిగి సర్కిల్ కార్యాలయంలో పరిగి డిఎస్పీ శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వెసులుబాటు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళల రద్దీని లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. ఈ కేసులను ప్రతిష్టతమ్మకంగా తీసుకొని ఖచ్చితంగా చేదించాలనే లక్ష్యం తో జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డిబదేశాలతో పరిగి డిఎస్పి శ్రీనివాస్ మరియు సీసీఎస్ ఇన్స్పెక్టర్ లు బలవంతయ్య, అన్వర్ పాషాలు విచారణ చేపట్టారు. దీంతో జిల్లాలో వికారాబాద్ పట్టణం బస్ స్టాండ్‌లో మరియు పరిగి పట్టణంలోని బస్ స్టాండ్‌లో మొత్తం 5 కేసులలో రద్దీ కల్గిన ఆర్టీసీ బస్సులలో ప్రయాణికుల నుండి బంగారం దొంగతనం జరిగిన ఫిర్యాదుల మేరకు ఆయా పోలీస్ స్టేషన్స్‌లలో కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. దీంతో విచారణ చేపట్టిన సీసీఎస్ సీఐలు బల్వంతయ్య, అన్వర్ పాషా లు కేసులకు పాల్పడిన పసుపులేటి అమూల్య ను భువనగిరిలో అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. విచారణలో నేరస్తురాలు రద్దీ కల్గిన ఆర్టీసీ బస్సులే లక్ష్యంగా చేసుకొని ప్రయాణికులను పరిశీలించి అందరితో కలసి రద్దీ కల్గిన బస్సులు ఎక్కి ప్రయాణికుల పర్సులు, బంగారం గొలుసులు మరియు సెల్ ఫోన్‌లను దొంగతనం చేయడం తమ అలవాటుగా చేసుకొని దొంగతనాలకు పాలడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు.


దొంగతనాలకు పాల్పడిన నిందితురాలు. పసుపులేటి అమూల్య.

★జిల్లాలో నిందితురాలు దొంగతనాలకు పాల్పడిన వివరాలు......

05.06.2024 రోజున వికారాబాద్ పట్టణంలో రద్దీ కల్గిన ఆర్టీసీ బస్సులో ఎక్కి ప్రయాణికురాలి నుండి రెండు తులాల బంగారు పుస్తెలతాడు చోరి చేశారు. 23.08.2024 తేదీన పరిగి బస్ స్టాండ్ కి వెళ్ళి ఒక ప్రయాణికురాలి నుండి 6.8 తులాల ఒక గోల్డ్ చైన్, రెండు బంగారం చెవిదుద్దులు దొంగతనం చేయడం


నిందితురాలి నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులను మీడియాకు చూపిస్తున్న పోలీసులు.

చేశారు. ( కేసు నం. 201/2024 పి యస్ పరిగి కి చెందినది) 27.12.2024 రోజున వికారాబాద్ పట్టణం బస్ స్టాండ్ కు వచ్చి ఒక ప్రయాణికురాలి నుండి రూ.1,60,000 ఉన్న బ్యాగ్ పైన నిఘా పెట్టి దొంగతనం చేసింది. 07.01.2025 రోజున మళ్ళీ పరిగి బస్ స్టాండ్ కి వెళ్ళి ఒక ప్రయాణికురాలి నుండి ఒక తులం విలువ గల బంగారం గుండ్లు మరియు బంగారు పత్తిలు దొంగతనం చేసింది. 11.01.2025 రోజున మళ్ళీ పరిగి బస్ స్టాండ్ కి వెళ్ళి ఒక ప్రయాణికురాలి నుండి రెండు తులాల బంగారు పూస్తేల తాడు దొంగతనం చేసింది. (ఇది కేసు నం. 10/2025 పి యస్ పరిగి కి చెందినది) నేరస్థురాలు మొత్తం జిల్లాలో 5 దొంగతనాలకు పాల్పడి 11 తులాల, 8గ్రాముల బంగారం మరియు రు.1,60,000 రూపాయలు దొంగతనం చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ఈ నేరాల గురించి నేరస్థురాలిని ఉమెన్ పోలీస్ అధికారుల సమక్షంలో విచారించగ ఇట్టి నేరాలను ఒప్పుకున్నట్లు తెలిపారు.

తిరిగి ఆమెని విదారించగ తమ కులవృత్తిలో భాగంగా ఇట్టి నేరాలకు పాల్పడుతుంటాము అని తెలిపినది. ఇట్టి దొంగతనాల గురించి తమ కులం వారిని దేశనిర్దేశికుడి (ఆర్గనైజర్)గా మహమ్మద్ ఇక్బాల్ అనే హైదరాబాద్ వాసి ఉంటాడని మరిము తమ కులస్తుల నుండి నెల నెల మముళ్లు తీసుకుంటాడని ఒక వేళ మముళ్లు ఇవ్వనివారిని పోలీసులకు పట్టిస్తాడని మరియు వారి కులస్తులను మాముళ్ల గురించి బెదిరించేవాడు అని, ఇతడు మాకు ఫోన్ ద్వారా ఇక్కడ దొంగతనాలు చేయాలో తెలియజేసే వాడని, మా కులస్తులనే కాకుండా ఇతర గ్యాంగ్‌లు అయిన రాజస్థాన్, జార్ఖండ్, యూపి, బీహార్, ఒరిస్సా, గ్యాంగ్ లతో కూడా తెలంగాణ, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగతనాలు చేయించేవాడని నేరస్తురాలు వెల్లడించినట్లు తెలిపారు. దీంతో మహమ్మద్ ఇక్బాల్ ఆసిఫ్ నగర్, హైదరాబాద్. కు చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ప్రస్తుతం పరారీలో ఉన్నాడనీ త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.

నేరస్థురాలి నుండి 11 తులాల, 8గ్రాముల బంగారం, రూ.80,000 రూపాయల నగదు, ఒక ఇన్ఫినిక్స్ సెల్ ఫోన్ స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో పని చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు బలవంతయ్య, అన్వర్ పాషా లను మరియు సిసిఎస్ పోలీస్ సిబ్బంది జయవర్ధన్, శివ కుమార్, చెన్నయ్య, రామకృష్ణ, గోవింద్, రాఘవేందర్. రెడ్డి, కృష్ణ రెడ్డి లను అభినందించారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ)తో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం...

● రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి ● యూనియన్‌లో కొత్తగా చేరిన 143 యూనియన్ జర్నలిస్టులు


తాండూరు రూరల్,మేజర్ న్యూస్(జనవరి 31):తాండూరు నియోజకవర్గంలో పనిచేస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ)తో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేస్తామని,త్వరలో తాండూరులో తాత్కాలిక ప్రెస్ భవన్ అందుబాటులోకి తీసుకవచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని టీయూడబ్ల్యూజే– ఐజేయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పట్లోళ్ల వేణుగోపాల్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారిలు పేర్కొన్నారు.శుక్రవారం తాండూరు పట్టణం ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్‌లో టీయూడబ్ల్యూజే– ఐజేయూ తాండూరు డివిజన్ అధ్యక్షులు పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.రామకృష్ణల ఆధ్వర్యంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పట్లోళ్ల వేణుగోపాల్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి, క్రమశిక్షణ విభాగం రాష్ట్ర సభ్యులు వెంకటేశం(వాసు) లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తాండూరులో జర్నలిస్టులు చాలా కాలంగా ఎదురు చూస్తున్న ప్రెస్ భవన్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే తాత్కాలిక భవన్ ను అందుబాటులోకి తీసుకరావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తాండూరు జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వానికి, రాష్ట్ర యూనియన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతేకుండా తాండూరులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ప్లాట్ విషయంపై కూడా చొరవ చూపుతామన్నారు. ఫిబ్రవరి 10లోపు సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని పేర్కొన్నారు. అంతకుముందు తాండూరు డివిజన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణలు మాట్లాడుతూ.... తమ పదవి కాలంలో జర్నలిస్టులకు యూనియన్లకు అతీతంగా ఆరోగ్య బీమా, జర్నలిస్టుల పిల్లలకు ఫీజులలో 50శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో పదవిలో ఉన్నా లేకున్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే 143 యూనియన్ కు చెందిన జర్నలిస్టులు శివానంద్ సింగ్, గోపాల్, ముక్తార్, కృష్ణ, నరె ష్, మునీర్, అలీం తదితరులు


మాట్లాడుతున్న వేణుగోపాల్ రెడ్డి.

ఐజేయూ యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు.

★సభ్యత్వ నమోదుకు ఆర్థిక సాయం....

మరోవైపు టీయూడబ్ల్యూజే ( ఐజేయూ)లో జర్నలిస్టుల అందరి సభ్యత్వానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పట్లోళ్ల వేణుగోపాల్ రెడ్డి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఇదివరకు ఉన్న సభ్యుల సభ్యత్వ రెన్యువల్, కొత్త సభ్యుల సభ్యత్వ రుసుమును మొత్తం చెల్లించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల సీనీయర్ జర్నలిస్టులు సంగమేశ్వర్, వెంకట్రామ్ రెడ్డి, శాంతు, రమేష్, వెంకటేష్, బషీరాబాద్ మండల సీనియర్ జర్నలిస్టులు రాంరెడ్డి, శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, పెద్దేముల్ మండల సీనీయర్ జర్నలిస్టులు గౌస్, గయాజ్, తాండూరు పట్టణ సీనియర్ జర్నలిస్టులు మఠం నిరంజన్, మహేష్, లిట్టు(నరేందర్), గోపాల్, శ్రీను, శ్రీకాంత్ రెడ్డి, వంశీ, ప్రశాంత్, రాందాస్, నర్సింలు, ఆయా మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.


సభ్యత్వం తీసుకుంటున్న సూర్య రిపోర్టర్ వెంకటేష్.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

● మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. ● ఆరు గ్యారెంటీ లపై గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారు ● స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారు


మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 31)ః మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. పగిడ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, సాయిలు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పైలెట్ రోహిత్ రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలపై గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. తెలంగాణ బాపూజీ లాంటి కేసీఆర్ ను వదులుకొని దున్నపోతుకు ఓట్ల వేసినందుకు గ్రామాల్లో ప్రజలు బాధపడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, వెంకటయ్య మాజీ సర్పంచ్ బసిరెడ్డి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడిగా పాల నర్సింలు ఎన్నిక



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 31)ః చౌడాపూర్ మండల పరిధిలోని వితలాపూర్ గ్రామంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి సమక్షంలో నూతన బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ కమిటీన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా పాల నర్సింలు, ఉపాధ్యక్షులుగా పండుగ అనిల్ కుమార్, సున్నాల జగదీశ్, ప్రధాన కార్యదర్శిగా మేకల సురేష్, సోషల్ మీడియా ఇంచార్జిగా పండుగ శేఖర్‌నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... యువతకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడు ఆడినమాట తప్పరనీ ఈ సందర్బంగా ఆయన గుర్తుచేశారు.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనంగా విజయం సాధిస్తుందాన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి యువత స్థానిక ఎన్నికల్లో పోటీ చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సినియర్ నాయకులు పాల నర్సింలు, ఎరుకలి కృష్ణయ్య,గ్రామ మాజీ ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్, మాజీ వార్డు నెంబర్ పాల వెంకటయ్య,గుండు బాల్ రాజ్, యువకులు జంగయ్య, పి.రాములు, ఎస్ వెంకటేష్,గుండు రమేష్, తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలకాలి

● చౌడాపూర్ మండల యూత్ వింగ్ అధ్యక్షులు మేగ్యనాయక్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 31)ః కుల్కచర్ల మండల పరిధిలోని దాస్య నాయక్ తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో శనివారం రోజు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వస్తున్న సందర్భంగా చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, చౌడాపూర్ మండల నాయకులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన నాయకులు మరియు చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మేగ్య నాయక్ కోరారు.

# హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బి ఎం సి బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 31): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కేస్తున్నారని బడంగ్పేట్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు, మాజీ మంత్రి ఎమ్మెల్యే పి. సబిత ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వినీత్వపత్రాన్ని అందజేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మహాత్ముని విగ్రహానికి పూలమాలేసి నివాళి అర్పిస్తూ ప్రస్తుత ప్రభుత్వ ఆగడాలు అరికట్టటానికి మాత్మ గాంధీ గ్రానికి వినతిపత్రాన్ని పలువురు నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ...జాతిపిత మహాత్మాగాంధీకి శిరస్సు వంచి పాదాభివందనాలు.ఓ మహాత్మా... ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించు,ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు, ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు అని వేడుకున్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 420 రోజులు పూర్తిచేసుకుంటోంది.మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోందనీ పేర్కొన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించి ఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరు మనిపించింది అన్నారు. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేస్తూ, ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు, వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు అన్నారు. ఓవైపు రుణమాఫీ మోసం మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైంది ఈ కాంగ్రెస్ సర్కారనీ ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు నేతన్నలకిచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికిపోతున్నాయి. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలిపోతున్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకూ పలుకూ లేని కాంగ్రెస్ సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేశారు. చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారనీ తెలిపారు. 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడ 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి అన్నారు. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడ గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదనీ అన్నారు.ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటూ నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని మాత్మ గాంధీని వేడుకున్నారు. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న ఛలో హైద్రాబాద్‌ను మాదిగలంతా విజయవంతం చేయాలి

★మాడ్గులలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేల గొంతులు- లక్షా డప్పుల సాంస్కృతిక ప్రదర్శన సన్నాహక కార్యక్రమంలో మాదిగ మాజీ ప్రజాప్రతినిధులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): ఎస్సీ వర్గీకరణకు మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మూడు దశాబ్ధాలుగా కొనసాగుతున్న ఉధ్యమంలో భాగంగా ఫిబ్రవరి 7న మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వేల గొంతులు- లక్షా డప్పుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాడ్గుల మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, ఎమ్మార్పీఎస్ మాడ్గుల మండల మాజీ అధ్యక్షులు అన్నెపాక (మిద్దె) రాములు, జడల అంజయ్యలు వివరించారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో లక్ష డప్పులు - వేల గొంతుల నినాదంతో సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించిన ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండల కేంద్రంలో మాదిగ మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మార్పీఎస్, వివిధ రాజకీయపార్టీలకు చెందిన మాదిగ నాయకులతో కలిసి గురువారం వేల గొంతులు- లక్షా డప్పుల సాంస్కృతిక ప్రదర్శన సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో డప్పుల వాయిస్తూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు అన్నెపాక (మిద్దె) రాములు, జడల అంజయ్యలు మాట్లాడుతూ వర్గీకరణ సాధనకై నిర్వహించే ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి మాదిగలంతా పెద్ద సంఖ్యలో డప్పులతో తరలివచ్చి సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జగన్, మాదిగ మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మార్పీఎస్, వివిధ రాజకీయపార్టీలకు చెందిన మాదిగ నాయకులు జింకల భాస్కర్, అన్నెపాక మహేష్, మల్లేష్, అన్నెపాక కిరణ్, కుమార్, బాబు ,బావండ్లపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 31) : మండల పరిదిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన అంబటి బాయమ్మ గురువారం రాత్రి మృతి చెందింది. బాయమ్మ మృతి విషయం తెలుసుకున్న దేవుని పడకల్ గ్రామ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం తన అనుచరులతో మృతురాలి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి, బాదిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన వంతు సహకారంగా 3వేల రూపాయలు మృతురాలి కుమారుడు అంబటి కుమార్‌కు అందచేశారు. అదే విధంగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి 3వేల రూపాయలు, శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి 4వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్ , మాజీ అధ్యక్షులు అంబటి లింగయ్య, సెక్రటరీ కడమోని వెంకటేష్ , పద్మ సత్యం, అంబటి బిక్షపతి, రాజమోని శంకర్, అంబటి రమేష్ , కడమోని సత్తయ్య, అంబటి పెద్ద కృష్ణయ్య, తుమ్మల మల్లేష్, రాజమోని శ్రీను, కాడమోని యాదయ్య, అంబటి సాయిలు, కడమోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాల స్పెషల్ డ్రైవ్‌ను అర్హులు సద్వినియోగం చేసుకోండి – ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 31 )సమాచార లోపంతో అర్హత ఉండి గృహజ్యోతి పథకం లబ్ధి పొందని వారికోసం ఎంపీడీవో కార్యాలయంలో నేటినుండి ఈనెల7వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. పథకంలో భాగంగా ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ పొందని వారు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఫిబ్రవరి 1వ తేదీన సింగంపల్లి, చెన్నంపల్లి, 3న చింతలపల్లి, మంగళపల్లి,4 న మేడిగడ్డ, కోనాపూర్,6 న కొత్త కుంట తండా, పోలేపల్లి, శెట్టిపల్లి,7 న ఆకుతోటపల్లి, సీతారాం నగర్ తాండ గ్రామాల వారికి డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. అర్హులైన వారు సబ్సిడీ గ్యాస్ కోసం తమ ఒరిజినల్ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఎల్పీజీ ఐడి, కన్జ్యూమర్ నెంబర్, ఆధార్ కార్డుకు లింక్ ఉన్న ఫోన్ తో, ఉచిత విద్యుత్ కోసం రేషన్ కార్డు, ఆధార్ కార్డు, యూజర్ నెంబర్, ఫోన్ తో ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేసి డాటా ఎంట్రీ చేయించుకొని సిబ్బందికి ఓటిపి చెప్పాలని ఆమె సూచించారు. అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# ఆమనగల్లులో పట్ట పగలు చోరి

## – 9.2 తులాల బంగారు ఆభరణాలు అపహరణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 31) ఆమనగల్లు పట్టణంలోని గాంధీ నగర్ కాలనీలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు రొయ్యల లక్ష్మమ్మ ఇంట్లో చోరీకి పాల్పడి 9.2 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు సిఐ ప్రమోద్ కుమార్ చెప్పారు. బాధితురాలు ఉదయం ఇంటికి తాళం వేసి తమ బంధువుల ఇల్లు అయిన తలకొండపల్లి మండలం దేవుని పడకల్లు గ్రామంలో దశదినకర్మకు వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళం తీసి వున్నట్లు చెప్పారు. ఇంట్లోకి వెళ్లిన ఆమె బీరువాలో ఉన్న ఆభరణాలు ఐదు తులాల లాంగ్ చైన్, 3.5 తులాల పుస్తెల తాడు, అర తులం ఉంగరం, ఒక్కొక్క గ్రాము కమ్మలు, గుండ్లు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. సంఘటన స్థలాన్ని క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం లు పరిశీలించాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన టి ప్పర్ లారీ – ఘటన స్థలాన్ని సందర్శించిన మాజీ ఉప సర్పంచ్ శేఖర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో ఇటివల ఎస్‌బీఐ బ్యాంకు వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్‌ను వేగంగా కారు ఢీకొట్టింది. ఈ ఘటనను మరువక ముందే మరో సంఘటన స్థానికంగా కలకలం రేపింది. కిస్మత్‌పూర్‌లోని రాక్‌చర్చ్ ఎదురుగా ఉన్న అభం కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన టిప్పర్ లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో విద్యుత్ స్తంభం విరిగి రోడ్డుపై పడింది. ఈ విషయం తెలుసుకున్న బీజేఎంసీకి చెందిన బీజేపీ నాయకులు, కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అబం కన్ స్ట్రక్షన్ యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని హె చ్చరించారు. కిస్మత్‌పూర్‌నుంచి రాక్ చర్చ్ వెళ్లే రోడ్డు మార్గంలో విద్యుత్ స్తంభాలు రోడ్లపై ఉన్నాయని, ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ అధికారులు, మున్సిపల్ అధికారులకు తెలిపినా వారు పట్టించుకోకపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని శేఖర్ ముదిరాజ్ అన్నారు. దీంతో పాటు అబ్బం కన్‌స్ట్రక్షన్ టిప్పర్ డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారని మండిపడ్డారు. విద్యుత్‌స్తంభాన్ని ఢీకొనడంతో అది విరిగి రోడ్డుపై అడ్డంగా పడిపోయిందని, ఆ సమయంలో అటుగా ఎవరు రాకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పిందని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# సంపూర్ణ ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయం

● జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి ● ఎస్పీ ఆఫీస్‌లో ఎస్ఐల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



పదవి వీరమణ పొందుతున్న ఎస్ఐలను సన్మానిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 31)ః సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయమని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపారు.సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ కు సేవలు అందించి శుక్రవారం పదవి విరమణ పొందుతున్న సబ్ ఇన్స్పెక్టర్లు (ఎస్ఐలు) మీర్ ఫయాజ్ అలీ, జీవరత్నంల పదవి విరమణ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతో సత్కరించి భాజా భజయింత్రులతో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. పదవి విరమణ పొందుతున్న మీర్ ఫయాజ్ అలీ, జీవరత్నం లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్ గా భర్తీ అయి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ మరియు ఎస్ఐలుగా పదోన్నతి పొంది పోలీస్ డిపార్ట్మెంట్ నందు పలు పోలీస్ స్టేషన్స్ లలో పలు రకాలుగా విధులు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ప్రభుత్వ ఉధ్యోగులకు పదవీ విరమణ అనేది తప్పక ఉంటుందని, ఇద్దరు అధికారులు విధుల పట్ల అంకిత భావముతో ఉండి వారి యొక్క పూర్తి సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్స్ లేకుండా, సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయమని తెలిపారు.పోలీస్ డిపార్ట్మెంట్ నందు పని చేస్తూ రిటైర్మెంట్ అయిన అధికారులు కూడా పోలీస్ కుటుంబంలో భాగమేనని, పదవి విరమణ పొందిన అధికారులకు ఏదైనా అవసరం ఉన్న తనను నేరుగా సంప్రదించి మాట్లాడాలని సూచించారు.సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ నందు విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అని, ఇకముందు అధికారులు తదుపరి జీవితమును కూడా తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషలతో గడపలని తెలిపారు. పోలీసు శాఖ నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను వారికి అందించడం జరుగుతుందని, పదవి విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ జ్యోతిర్మని,ఏఆర్ డిఎస్పి వీరేష్ ,డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు,పిసిఆర్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ లు,ఎస్ఐ లు, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్, డిపిఓ సిబ్బంది మరియు పదవి విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు,బందుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ సర్వసాధారణం

● మండల విద్య అధికారి శేరి సుధాకర్ రెడ్డి ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, శుభప్రద్ పటేల్




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 30)ః
మండలం కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ సర్వసాధారణం సేవలు మర్చిపోలేనివి యాలాల,బషీరాబాద్, ఇంచార్జ్ విద్యాధికారి సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగులకు పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. యాలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఎంఈఓ సుధాకర్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై శుభాకాంక్షలు తెలిపి ఘనంగా పిఆర్టియు, టీఎస్ యుటిఎఫ్,తపాస్ ఉపాధ్యాయ బృందంఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులుగా యాలాల బషీరాబాద్ ఎంఈఓగా పదవి విరమణ మహోత్సవం పొందుతున్న ఎంఈఓ సుధాకర్ రెడ్డి ప్రధానోపాధ్యా యులు పదవీ విరమణ సర్వసాధారణమని శేష జీవితం ఆనందంగా గడపాలని అన్నారు.కోస్గి మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో జన్మించి తాండూర్ నియోజకవర్గంలో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి అశిష్ట సేవలు అందిస్తూ పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 41 సవంత్సరాల విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి యాలాల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్బిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,టీపిపిసి ప్రచార కార్యదర్శి కర్ణం పూరుషోత్తం రావు,మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, కౌన్సిలర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు, ఉద్యోగలకు సేవలే గుర్తింపునిస్తాయి ఉపాధ్యాయులుగా ఉద్యోగులు పనిచేస్తున్న సమయంలో అందిన సేవలే గుర్తింపు అన్నారు.ఈ సందర్బంగా వారంతా ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి,పూలమాలతో శాలువతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడిగా అందించిన సేవలు మరువలేనివని పనిచేసి పదవి విరమణ పొందిన పాఠశాల ఉపాధ్యాయ బృందం,ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ యాలాల అధ్యక్షులు కృష్ణ రెడ్డి,కార్యదర్శి రాములు,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా శివయ్యకు మహా పట్టాభిషేకం మహా పూజ

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః మోమిన్ పేట మండల పరిధిలోని శుక్రవారం నాడు టేకులపల్లి గ్రామములో శివస్వాముల ఆధ్వర్యంలో 108 కలిశాలతో మహా ఘట్టాభిషేకం, మహా పూజ ఘనంగా జరిగింది. శివ స్వాములు దుర్గామాత దేవాలయం నుండి పురవీధుల గుండా 108 కలశాలతో ఊరేగింపుగా, గొల్ల బీర్ల డోలు వాయిద్యాలతో, డిజె సౌండ్ లతో, హరిహర ద్వారములతో శివ నామస్మరణతో భారీ ఘటాభిషేక ర్యాలీని నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో శివస్వాములు 108 కలశాలతో, పంచామృతాల, సుగంధ ద్రవ్యాలతో కలిసి శివలింగంపై మహాభిషేకం నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ప్రాంగణంలో కలుశాలతో పాటు మహా అగ్నిగుండాలు ఏర్పాటు చేసి శివ స్వాముల గటాభిషేక పూజ తెలిపారు. మోమిన్ పేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి. చుట్టూ మండలాలైన నవపేట్. కొండాపూర్. సదాశివపేట్, మర్పల్లి, బంటారం, కోటిపల్లి, శంకర్పల్లి, సంగారెడ్డి మండలాల నుండి శివ స్వాములు పాల్గొన్నారు. టేకులపల్లి గ్రామానికి చెందిన మోమిన్ పేట్ సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి అన్నదాన ప్రభువు మహా అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. మల్లికార్జునస్వామి ఆల కార్యక్రమంలో ఆలయ అర్చకులు కర్ణం దిలీప్ కుమార్ గురుస్వామి గురుపదఅప్ప, మల్లేశం, శివారెడ్డి, శ్రీధర్ గౌడ్, పాండు, ప్రసాద్, కృష్ణ, వెంకట్, మహిపాల్ రెడ్డి, చంద్రశేఖర్, శివ స్వాములు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

● మార్కెట్ చైర్మన్ మహేందర్ రెడ్డి



సీసీరోడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతుందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ముందు నుంచి బీసీ హాస్టల్ కప్పల కుంట నూర్ మస్జీద్ దగ్గర వరకు రూ. 25 లక్షల వ్యాయానీ తో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో గ్రామాలకు నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సిసి రోడ్డు అంతర్గత రోడ్ల మురుగు కాలువలు మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ పటేల్, మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ మోసిన్ రవి వెంకట్, ఉప సర్పంచ్ నర్సింలు గ్రామస్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ గేమ్‌లో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః రాష్ట్ర స్థాయిలో జరిగిన సాఫ్ట్ బాల్ గేమ్‌లో వికారాబాద్ జిల్లాకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి ఉ. నిషిత్ అద్భుతమైన ప్రతిభ కనబరిచాడు. దీంతో నిషిత్‌ని శ్రీ చైతన్య యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం పల్లె వెంకట్ మాట్లాడుతూ ఆటలలో సత్తా చాటే వారు జీవితంలో కూడా ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. విద్యార్థిని అభినందించ వారిలో డైరెక్టర్ శ్రీవిద్య, ఏసీఓ వీరయ్య స్వామి, ప్రిన్సిపాల్ హన్మంతు రావు డీన్ శివరామ్ రెడ్డి, అసోసియేట్ డీన్ రమేష్, పిఈటి బందయ్య తదితరులు ఉన్నారు.

# మూడు చింతల పల్లి ఎంపీడీవో వత్సలా దేవి పదవీ విరమణ : ఘన సన్మానం



ఎంపీడీవో దంపతులను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

శామీర్ పేట,మేజర్ న్యూస్( జనవరి, 31): మూడు చింతల పల్లి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వత్సలా దేవి శుక్రవారం పదవీ విరమణ చేశారు. మూడు చింతలపల్లి గ్రామపంచాయతీలోపదవీ విరమణ మహోత్సవం నిర్వహించారు.ఈ సభలో ఎంపీడీవో వత్సలా దేవి, ఆమె భర్త రామారావును గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి జడ్పి సీఈఓ కాంతమ్మ, జడ్పీ డిప్యూటీ సీఈవో నీరజ, ఎంపీడీవోలు గ్యామా నాయక్, మమతబాయి, గీతారెడ్డి, ఎంపీ ఓలు మంగతయారు, వినూత్న రెడ్డి, సునీత, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, మోహన్ సింగ్, రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, శోభ రాణి తదితరులు హాజరయ్యారు.

# నమ్మి ఓటేసిన పాపానికి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- చార్ సౌ బిస్ హామీలు,420రోజులు
- ఇదేమి రాజ్యం... ఇదేమి రాజ్యం- దోపిడి రాజ్యం... దొంగల రాజ్యం
- ఎం ఎం సీ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఏ. కామేష్ రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 31):చార్ సౌ బీస్ హామీలు ఇచ్చి 420 రోజులు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీలను అమలు చేయలేదని భారత రాష్ట్ర సమితి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి తోపాటు మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి మీర్పేట్ కార్పొరేషన్ పలువురు నేతల నేతృత్వంలో మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని పూల మాల వేసి నివాళులర్పిస్తూ ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికీ తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రికీ మంచి బుద్ధి ప్రసాదించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాట్లాడారు. ఓ మహాత్మా ఒకవైపు రైతులను మరోవైపు మహిళలను ఇంకో వైపు వృద్ధులు వికలాంగులను రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువతను ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన కాంగ్రెస్ సర్కార్ కు ఇప్పటికైనా కళ్ళు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నామని వినతి పత్రం సమర్పించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి గొంతు కోసిన ఈ అసమర్ధ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నామనీ అన్నారు. దశాబ్ద కాలం పాటు దగా పడ్డ తెలంగాణ బిడ్డలు మళ్ళీ అవే కష్టాలు అవే కన్నీళ్ళలో చిక్కుకొని విలవిలలాడుతున్నారని ఈ వేళ ఈ దద్దమ్మ సర్కార్ కు 420 హామీలలో కొన్ని అయినా అమలు చేసే తెలివిని ముఖ్యమంత్రికి ప్రసాదించాలని గురువారం జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు సునీత, భారత రాష్ట్ర సమితి నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రజాక్ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు డివిజన్ అధ్యక్షులు అన్ని విభాగాల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత – కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామసమీపంలోని వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టివేసి ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు నల్లజెర్వు గ్రామసమీపంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు గ్రామసమీపంలోని వాగునుండి అనుమానస్పదంగా కనిపించిన టిజి 07యు 1020 నంబర్ గల ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా ట్రాక్టర్ ట్రాలీలో ఇసుక ఉండడంతో దానికి సంబంధించిన అనుమతుల గురించి డ్రైవర్ అయిన నల్లజెర్వు గ్రామానికి చెందిన ఎమ్మె పర్వతాలును ఆరా తీస్తే ట్రాక్టర్ యజమాని నల్లజెర్వు గ్రామానికి చెందిన రాశిక మహేష్ అని, ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ పర్వతాలు, ఓనర్ మహేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ తెలిపారు.

## సమ సమాజ నిర్మాణానికి గద్దర్ పాటుపడ్డారు

★ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 31): ప్రజాస్వామ్య యుతంగా ఉద్యమం చేసి రాజ్యాధికారం సాధ్యమని భావించే గద్దర్ అని జయంతి సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. దివంగత నేత గాయకుడు గద్దర్ జయంతి ఉత్సవ సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ సంస్కృతిక బృంద కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచెన్ లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమ సమాజం అభివృద్ధి చెంది బీదత్వం లేని కుటుంబాలుగా మారాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఓటు హక్కుతో మార్పు సాధ్యమని ఆఖరి జీవితంలో కాంగ్రెస్లో చేరారని గుర్తు చేశారు. గద్దర్ కు ఆరోగ్యం బాగోలేక పోతే ఆపరేషన్ కోసం వెంటనే ఆసుపత్రిలో జాయిన్ కావాలని సూచించినట్లు గుర్తు చేసుకున్నారు. అని యువతకు పిలుపు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గద్దర్ జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. గద్దర్ మన మధ్యన లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,మీరుపేట ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యుడు సామిడి గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, నేతల పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లోజు బిక్షపతి తల్లి మల్లోజు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్‌లు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతురాలి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు దండుగుల రాములు, సూధిని ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మె శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఈనెల 4న స్వయంభూ శివాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు

**భక్తులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : ఆలయకమిటి చైర్మన్ సూధిని పద్మారెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): మాడ్గుల మండలం పెద్ద మాడ్గుల సమీపంలోని స్వయంభూ శివాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఫిబ్రవరి 4న ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయకమిటి వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి , ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డిలు తెలిపారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 8–30 గంటలకు శివలింగం, నందీశ్వర, విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, నాగదేవత, నంది ధ్వజ మూర్తులకు పంచామృతంచే అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఉదయం 9–30గంటల నుండి మాలమంత్ర హోమములు, ఉదయం 11–30 గంటలకు పూర్ణాహుతి తదనంతరం స్వామివార్లకు అష్టోత్తర శతనామ పూజ, మహా నివేదన నక్షత్ర హారతి, మంత్రపుష్పం, మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాద విస్తరణ, అన్నప్రసాదాలు కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లుగావిస్తున్నట్లు వారు తెలిపారు. స్వయంభూశివాలయాన్ని పునఃనిర్మించి మూడేండ్లు గడుస్తున్న నేపధ్యంలో నిర్వహిస్తున్న ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల భక్తులంతా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు సూధిని పద్మారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సూదిని మనోహర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## కాటమయ్య రక్షా కిట్లపై నాగిల్లలో గీతాకార్మికులకు అవగాహన



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో కల్లుగీతా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షా కిట్ల వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమనగల్లు ఎక్సైజ్, బిసి సంక్షేమశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో గౌడ సంఘోఏమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు పాలకూర్ల రాజుగౌడ్, నాగిల్ల గ్రామకమిటి అధ్యక్షులు పాలకూర్ల శంకర్‌గౌడ్, నాయకులు పాల్గొని శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయాశాఖల అధికారులు గీతావృత్తిదారులకు కాటమయ్య కిట్లను ఎలా వాడాలన్న అంశంపై క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌడసంక్షేమ సంఘం నాయకులు, గీతాకార్మికులు నక్కెరి యాదయ్యగౌడ్, కంచనపల్లి సత్తయ్య, పాలకుర్ల రఘుపతి గౌడ్, కంచనపల్లి యాదయ్య గౌడ్, మారెపల్లి శివగౌడ్, ఉడుతల చంద్రయ్యగౌడ్, పాలకూర్ల గణేష్ గౌడ్, కలకొండ నర్సింహ్మగౌడ్, పాలకూర్ల కుశాల్‌గౌడ్, పాలకూర్ల సాయిగౌడ్, సాయి, గీతాకార్మికులు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ , బిసి సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం 6వ వార్షికోత్సవాలకు ఆహ్వానం



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 31): ఈనెల ఆదివారం తోట జంగారెడ్డి గార్డెన్లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆరవ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రిక సమర్పించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో ఈనెల ఆదివారం తోట జంగారెడ్డి గార్డెన్లో జరిగేటువంటి విశ్వబ్రాహ్మణ సంఘం 6వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నాదర్గుల్ గ్రామ ముగ్గురు వికలాంగులకు బ్యాటరీ సైకిల్ మాజీమంత్రి నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి మమత సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కుమార్ గౌడ్, కోటగిరి జంగయ్య, నరేష్ చారి, కుమార్ యాదవ్, దండు కొమరయ్య యాదవ్, రాజు చారి, బియంసి బీఆర్ఎస్ రామిడి రామిరెడ్డి, కాలనివాసులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్ ( జనవరి 31): విద్యుత్ ఉండని ప్రాంతాల్లో లెనిన్ నగర్లో ఫిబ్రవరి ఒకటవ తేదీ ఉదయం 10 గంటల నుండి పది గంటల 30 నిమిషాల వరకు 11 కేవి సీఎంఆర్ పీడర్లు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని బడంగ్ పేట ఏఈ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. విద్యుత్ అంతారాయం రామిడి హిల్స్, విశాఖ నగర్, వీ ఆర్ ఆర్ కాలనీ సీ ఎం ఆర్ కాలనీ రాజీవ్ గృహకల్ప సివైఆర్ కాలనీ మారుతి నగర్ చంద్రవిహార్ కాలనీ వసంత విహార కాలనీలలో విద్యుత్ సరఫరాకు 30 నిమిషాలు అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు సహకరించాలని ఏఈ ఆపరేషన్లు లెనిన్ నగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 31): మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీమాత చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆత్మార్పణ గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాడ్గుల మండల అధ్యక్షులు చంద శ్రీనివాస్ గుప్త, మాడ్గుల గ్రామకమిటి అధ్యక్షులు పి. వేణుగోపాల్ గుప్త, గౌరవాధ్యక్షులు చంద జంగయ్యగుప్త, నాయకులు చెన్నయ్య గుప్త, పి. శ్రీనివాస్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బషీరాబాద్ మండల అధ్యక్షురాలుగా కొత్తూరు విరమణి

**● నియామక పత్రం అందజేసిన జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ ● శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా మహిళా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి, సయ్యద్ సుకుర్**

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 31)ః మండల బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా గొట్టిగ కలాన్ గ్రామానికి చెందిన కొత్తూరు విరమణి ఎన్నిక య్యారు జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందు కూరి రాజ్ కుమార్ విరమణికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా రాజ్ కుమార్ మాట్లాడుతూ విరమణి గత కొన్ని సంవత్సరాలుగా మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని విరమణి లాంటి మహిళను బషీరాబా ద్ మండల అధ్యక్షురాలుగా నియమించడం బీసీ సంఘంకు అదనంగా బలాన్ని చేకూరుస్తుందని ప్రతి గ్రామంలో బీసీ సంఘం కమిటీలను నియమించే సత్తా విరమణికి ఉందని జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సూచన మేరకు విరమణికి నియామక పత్రం అందజేశామని రాజ్ కుమార్ అన్నారు. అనంతరం విరమణి మాట్లాడుతూ నాపై నమ్మకముతో బషీరాబాద్ మండల అధ్యక్షురాలుగా నియమిం చినందుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్‌కు రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్‌కి ధన్యవాదాలు తెలియజేసుకుంటు


నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం.

న్నాను అని అన్నారు ఈ సందర్భంగా మహిళ అధ్యక్షురాలుగా నియమితులైన విర మణికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా మహిళా అధ్యక్షు రాలు మధులత శ్రీనివాస్ చారి అనిత నరసమ్మ మంజుల రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్ జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్ యువ నాయకులు జుంటుపల్లి వెంకట్ సయ్యద్ లాల్ పాల్గొన్నారు.

# మూడుచింతలపల్లిలో మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్లినిక్ ప్రారంభం

**గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు**

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 31)ః
మూడుచింతలపల్లి మండల కేంద్రంలో మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కొత్త క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ క్లినిక్ ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ కామిడి మధుసూదన్ రెడ్డి హాజరై క్లినిక్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో శుభపరిణామం. పేద ప్రజలకు అవసరమైన పరీక్షలు, ఉచిత చికిత్సలు అందించేందుకు మెడిసిటీ హాస్పిటల్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయం, అని పేర్కొన్నారు. ఈ క్లినిక్‌లో బీపీ, షుగర్, కంటి పరీక్షలు, అలాగే చెవి, ముక్కు, గొంతు, థైరాయిడ్, గర్భసంచి సమస్యలు, చర్మవ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, ఊపిరితిత్తుల వ్యాధులు తదితర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి.


క్లినిక్‌ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ కామిడి మధుసూదన్ రెడ్డి


అవసరమైన వారు మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించబడతారని, అక్కడ ఉచిత ఆపరేషన్లు, టెస్టులు నిర్వహిస్తామని హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కామిడి వెంకట నరసింహ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అత్వెల్లి మురళి గౌడ్, సదశివ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు, మెడిసిటీ హాస్పిటల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ నేగి, డాక్టర్ సుదర్శన్, సీఈఓ ఇనేష్, సీఏఓ సత్యం రెడ్డి, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవ వేడుకలు

**● ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అంబేద్కర్‌కు నివాళులు, సహపంక్తి భోజనం**



షామీర్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి, 31):శామీర్‌పేట్ మండలం దేవరయంజా ల్ గ్రామ కమ్యూనిటీ హాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకట య్య ముఖ్య అతిథిగా హాజరై, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. అని



అన్నారు. అనంతరం, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను స్వీకరించి, గ్రామస్తుల తో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని వారితో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఒ ఉపేందర్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, ఏసీపీ రాములు, తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్,శామీర్ పేట తహసీల్దార్ యాదగిరి రెడ్డి, మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి, మాజీ కౌన్సిలర్లు నర్సింగ్ గౌడ్, యాదమ్మ నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీమిడి జైపాల్ రెడ్డి, ఆర్ ఐ రాఘవ గ్రామస్థులు, మున్సిపల్ సిబ్బంది ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 31):
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న కొండ సీనప్ప పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు... కొన్ని సంవత్సరాలుగా ప్రజల యొక్క భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రెవెన్యూ కార్యాలయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శివరాం నాయక్, రవీందర్ నాయక్, విట్టల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మండల నాయకులు ఆనందం, తదితరులు పాల్గొన్నారు.


పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## కరన్‌కోట్‌లో డాక్టర్ వికాస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు



తాండూరు మండలం కరన్కోట్లో క్రికెట్ టోర్నమెంట్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్( జనవరి 31)ఃతాండూరు మండలం కరన్‌కోట్ గ్రామంలో శుక్రవారం డాక్టర్ వికాస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామస్తుల సమక్షంలో మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్ ప్రారంభించారు. శుక్ర, శని, ఆదివారం మూడు రోజులపాటు ఈ టోర్నమెం ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో రెండు లీగ్ మ్యాచ్లతో పాటు శనివారం సెమీఫైనల్, ఆదివారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడల్లో 8 టీంలు పాల్గొంటున్నాయని, గెలుపొందినవారికి మొదటి బహుమతి కింద కప్ తోపాటు రూ. 8వేల నగదు, రెండో బహుమతి రన్నర్‌కు రూ. 4వేలు, మిగితా వారికి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్, తదితర బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శరణుబసప్ప, మాజీ ఎంపీటీసీలు రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, కాంగ్రెస్ నాయకులు అనిల్, సుధాకర్, శ్రీనివాస్ గౌడ్, సీసీఐ కాంట్రాక్టర్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి దిశగా మహిళలకు అవగాహన - దమ్మాయిగూడలో ప్రత్యేక శిబిరం




కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 31):"స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా మారవచ్చు. ఈ శిబిరం మహిళలకు కొత్త అవకాశాలను పరిచయం చేయడమే మా లక్ష్యం" అని అభయ అసోసియేషన్ అధ్యక్షురాలు ధీరం ఉష అన్నారు.

మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంచేందుకు మహిళా సాధికారత కోసం అభయ సంఘం ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ సహకారంతో దమ్మాయిగూడ మున్సిపల్ లోని రాజీవ్ గృహకల్పన కాలనీలో శుక్రవారం స్వయం ఉపాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మంది మహిళలు పాల్గొన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ డి.ఎఫ్.ఓ సహాయ సంచాలకుడు నవీన్, జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసి) సహాయ సంచాలకుడు కె. రఘునాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సి. శివప్రసాద్, అభయ సంఘం కార్యదర్శి సుచిత్రా రెడ్డి, సహాయ కార్యదర్శి అలివేణి, ప్రచార, ప్రచురణల సంచాలకురాలు భాను,మాజీ కౌన్సిలర్ హేమ తదితరులు హాజరయ్యారు.

**బ్యాంకు రుణాలు - ఉపాధి మార్గదర్శకాలు**

ఈ శిబిరంలో వ్యాపార అవకాశాలు, బ్యాంకు రుణాల ప్రాముఖ్యత, స్వయం ఉపాధి మార్గదర్శకాలు గురించి ప్రాధాన్యతగా వివరించారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాలపై సమాచారం ఇచ్చారు.


**మహిళలకు ఆత్మవిశ్వాసం - భవిష్యత్తులో మరిన్ని శిబిరాలు**

"పెద్ద వ్యాపారాలు కాకపోయినా, చిన్న స్థాయిలో అయినా మహిళలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవచ్చు. బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలనేదే మా లక్ష్యం" అని ఉష తెలిపారు.

"ఇలాంటి శిబిరాలను భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించి, మరింత మందికి ఉపాధి అవకాశాలను అందించేందుకు మా సంఘం కృషి చేస్తుంది" అని ఆమె అన్నారు.

# హాక్ టు ది ఫ్యూచర్'లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు

## - స్థానిక సమస్యలపై పరిష్కారాలు చూపిన యువ ఆవిష్కర్తలు




హైదరాబాద్, మేజర్ న్యూస్:క్వెస్ట్ అలయన్స్ ఐదు రోజుల హ్యాకథాన్ 'హాక్ టు ద ఫ్యూచర్: ఇన్నోవేటింగ్ ఫర్ పార్టిసిపేటరీ ఫ్యూచర్స్' బెంగళూరులోని క్వెస్ట్ లెర్నింగ్ అబ్జర్వేటరీ (క్యూఎల్ఓ)లో విజయవంతంగా ముగిసింది. ఈ హ్యాకథాన్కు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి 57 మంది హాజరయ్యారు. ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు జరిగింది. ఈ కార్యక్రమం సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, సమస్యా పరిష్కార సామర్థ్యాలను పెంపొందించేందుకు వేదికగా మారింది. భిన్న భాషా నేపథ్యాలున్న యువతీ యువకులు కొత్త సాంకేతికతను అన్వేషించి.. తమ ప్రతిభను మెరుగుపర్చుకున్నారు. ఈ ఐదు రోజుల ఏఐ, ఎల్ఓటీ, సస్టైనబుల్ టెక్నాలజీలను సమగ్రంగా వినియోగించి తమ ప్రోటోటైప్లను అభివృద్ధి చేసుకున్నారు. ఈరోజు జరిగిన గ్రాండ్ షోకేస్ లో విద్యార్థులు తమ పరిష్కారాలను గౌరవనీయమైన న్యాయనిర్ణేతల ముందు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన ఏపీఎంఎస్ మట్టం సరియపల్లి, కేజీబీవీ పొన్నాడ, శ్రీకాకుళం జిల్లా నుంచి పాల్గొన్న పది మంది విద్యార్థులు సమాజంలో ఎదురవుతున్న వాస్తవ సమస్యలకు పరిష్కారాలు రూపొందించి రాష్ట్ర ఖ్యాతిని పెంచారు. హ్యాకథాన్లో తమ ఆలోచనలను మెరుగుపర్చుకొని జ్యూరీ ముందు తమ ప్రాజెక్టులు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్లో 2019 నుంచి స్టెమ్ విద్యలో తమ కార్యక్రమాల ద్వారా క్వెస్ట్ అలయన్స్ 137 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 60,000 మంది విద్యార్థులకు చేరువైంది. 500 మందికి పైగా ఉపాధ్యాయులకు కంప్యూటేషనల్ ట్రైనింగ్, 21వ శతాబ్దపు నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చింది. ఈ ఏడాది సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ), ఆంధ్రప్రదేశ్ తో ఒప్పందం కుదుర్చుకొని, రాష్ట్రంలో ఏఐ పాఠాలను ప్రారంభించాలని నిర్ణయించింది. ఇది విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు విస్తరిస్తుంది. ఏపీఎంఎస్ మట్టం సరియపల్లి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ పశువుల కోసం మానిటరింగ్ పరికరం.. ఇది శక్తివంతమైన వేరబుల్ బ్యాండ్. ఇది ఆవుల మెడకు పెట్టి వాటి ఆరోగ్యం, కదలికలను ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది. పశువులు మంద నుంచి తప్పిపోయి అనారోగ్యానికి గురికావడం వల్ల గ్రామీణ జీవనోపాధికి కలిగే నష్టాన్ని గమనించిన విద్యార్థులు ఎల్ఓటీ టెక్నాలజీని ద్వారా తమ వ్యవసాయ సముదాయానికి ఉపయుక్తమైన పరిష్కారాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్, మట్టం సరియపల్లికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆర్ద్య పాణిగ్రాహి మాట్లాడుతూ మా మెంటార్లు మా ప్రోటోటైప్లను మెరుగుపరచడంలో మాకు మార్గనిర్దేశం చేశారన్నారు. ఐటీ శిక్షకుడు ఒరియా సత్యనారాయణ మాట్లాడుతూ దీని తర్వాత విద్యార్థులలో నేర్చుకునే ఆసక్తి విపరీతంగా పెరిగిందన్నారు. ఇప్పుడు సమస్యలను అధిగమించేందుకు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తున్నారని చెప్పారు.

# హనుమాన్ దేవాలయానికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ సిమెంట్ విరాళం

**★సేవా కార్యక్రమాలతో పాటు భక్తిభావాల పెంపుకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కృషి ★మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆలయ నిర్మాణానికి 50 బస్తాల సిమెంట్ విరాళంగా అందజేసిన ట్రస్ట్ చైర్మన్ దశరథ్నాయక్**



కడ్తాల్, మేజర్న్యూస్ (జనవరి 31):కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతి పరిధిలోని కాన్గుబావితాండలో నిర్మితమవుతున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50బస్తాల సిమెంట్ను ట్రస్ట్ చైర్మన్, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్నాయక్ విరాళంగా అందజేశారు.ఈ మేరకు గురువారం మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సిమెంట్ బస్తాలను ఆలయ నిర్మాణకర్తలకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గవ్యాప్తంగా సేవాకార్యక్రమాలతో పాటు బడుగుబలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడుతూనే గుడులు, బడుల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను తమ ట్రస్ట్ ద్వారా అందించి పేదలకు అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా హనుమాన్ ఆలయ నిర్మాణానికి కడ్తాల్ మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ 50 బస్తాల సిమెంట్తో పాటు, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి , ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 బస్తాల సిమెంట్ను ఆలయ నిర్మాణ కర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలిపంతు, మాజీ ఎంపిటిసి గోపాల్, బిఆర్ఎస్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి రామకృష్ణ, నాయకులు పాండు, శంకర్, రాజు , భీమన్, మహేష్ కుమార్, నవీన్, లక్ష్మణ్, టీక్లాల్, చందర్, మహేందర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ దంపతుల హౌస్ అరెస్ట్ ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మాణాన్ని వ్యతిరేకించడంతో గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ దంపతులు డాక్టర్ సురేఖ, ఓం ప్రకాష్ భిశ్వ లను అబిడ్స్ పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హిట్లర్ కంటే ఘోరంగా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను మించి సాగుతుందని ధ్వజమెత్తారు. పౌర హక్కులను గౌరవిస్తానని ఏడో గ్యారెంటీగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హామీ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని చెప్పారు. ముందస్తు అరెస్టులతో ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం గర్హనీయమని వెల్లడించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని గోషామహల్ బిజెపి పార్టీ నాయకులతో కలిసి అడ్డుకొని తీరుతామని పేర్కొన్నారు.

## సన్ ఫీస్ట్ తాజా బిస్కెట్ బ్రాండ్ 'వావ్జర్స్' విడుదల

హైదరాబాద్,మేజర్ న్యూస్ : బిస్కెట్ల విభాగంలో వినియోగదారులకు విభిన్నమైన ఇంద్రియ అనుభవాలను తీసుకురావడానికి ప్రసిద్ధి చెందిన ఐటిసి యొక్క సన్ఫీస్ట్, దాని తాజా ఆవిష్కరణ - సన్ఫీస్ట్ వావ్జర్స్ ను విడుదల చేసింది. క్రంచీనెస్ మరియు ఆహ్లాదకరమైన రుచుల అసమానమైన మిశ్రమంతో క్రాకర్ విభాగాన్ని పునర్నిర్వచించడానికి రూపొందించబడిన సన్ఫీస్ట్ వావ్జర్స్ స్నాక్ టైమ్ను పునర్నిర్వచించడానికి మరియు రుచికరమైన క్రాకర్ విభాగానికి తీపి, ఆహ్లాదకరమైన మలుపును తీసుకురావడానికి సిద్ధమైంది. క్రాకర్లలో వినియోగదారుల ప్రాధాన్యతను నడిపించే కీలక అంశాలలో 'క్రంచీనెస్' ఒకటిగా నిలిచింది. సన్ఫీస్ట్ వావ్జర్స్ అసాధారణమైన 14-లేయర్ పరిపూర్ణమైన క్రాకర్ డిజైన్ను కలిగి ఉంది. ఇది అసాధారణమైన క్రిస్పీనెస్ మరియు ఆహ్లాదకరమైన ఆకృతిని అందిస్తుంది. సాంప్రదాయ రుచుల కు భిన్నంగా , సన్ఫీస్ట్ వావ్జర్స్ రెండు రుచికరమైన వేరియంట్లను పరిచయం చేసింది. అవి చీజ్ క్రీం ఎన్రోబ్డ్ క్రాకర్ మరియు లెమన్ క్రీం ఎన్రోబ్డ్ క్రాకర్. ఈ వైవిధ్యమైన రుచులు, అదనపు ఆనందం కోసం చక్కెర చిలకరించడం మరియు 14 క్రిస్పీ లేయర్లతో కలిపి, నిజంగా బహుళ రుచుల అనుభవాన్ని అందిస్తాయి, ఇది తమ కుటుంబాలకు ఆహ్లాదకరమైన విందులు కోరుకునే గృహిణులు మరియు ప్రయాణంలో ఆనందాల కోసం చూస్తున్న యువకులకు ఆకర్షణీయంగా ఉంటుంది.

ఈ విడుదలకు అనుబంధంగా, బ్రాండ్ విప్లవాత్మక చిరుతిండి యొక్క సారాంశాన్ని సంగ్రహించే ఉత్తేజకరమైన కొత్త ప్రకటన ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. 'ఇస్కే హర్ బైట్ మే హై వావ్!' అనే ట్యాగ్లైన్తో ఈ టివిసి ఓగిల్వీ ద్వారా నేపథ్యీకరించబడింది.

తాజా ఆవిష్కరణపై ఐటిసి లిమిటెడ్లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ , "సన్ఫీస్ట్ వావ్జర్స్ కేవలం స్నాక్ కంటే ఎక్కువబీ ఇది ప్రీమియం క్రంచ్ను ఆకర్షణీయమైన, పసందైన రుచులతో కలిపే ఇంద్రియ అనుభవం. ఈ ఆవిష్కరణతో, మేము క్రాకర్ విభాగంలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తున్నాము మరియు అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలను తీరుస్తున్నాము" అని అన్నారు.

ఓగిల్వీ సౌత్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ పునీత్ కపూర్ మాట్లాడుతూ " పుడ్డింగ్ యొక్క రుచి - లేదా ఈ సందర్భంలో, క్రాకర్ యొక్క రుచి, దానిని ఆస్వాదించడం ద్వారా మాత్రమే అవగతమవుతుంది. "వావ్జర్స్" ను ఆస్వాదించండి. ఈ క్రాకర్ ఉత్కంఠభరితమైన అనుభవాలను అందిస్తుంది, ఆచరణాత్మకంగా తనదైన స్వంత స్క్రిప్ట్ను రాస్తోంది. 14 క్రిస్పీ, ఫ్లేకీ లేయర్లు మరియు మీ రుచి మొగ్గలను ఆకట్టుకునే చీజీ రుచితో, ఇది కేవలం చిరుతిండి కాదుబీ ఇది ఒక భావోద్వేగం. సహజంగానే, ఈ కొత్త సృష్టి వలె మాకు ఒక అద్భుతమైన ఆలోచన అవసరం. కాబట్టి, మేము అన్ని విధాలుగా ప్రయత్నించాము - క్రాకర్ యొక్క అత్యున్నత రుచి ప్రొఫైల్కు సరిపోయేలా జీవితానికి అతి పెద్ద ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దాం. ఎందుకంటే వావ్జర్స్ విషయానికి వస్తే, సూక్ష్మత అనేది మెనూలో లేదు" అని అన్నారు.సన్ఫీస్ట్ వావ్జర్స్ ప్రస్తుతం తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ మరియు గుజరాత్లలో అందుబాటులో ఉంది, తరువాత దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించబడుతుంది. ఈ ఉత్పత్తి జనరల్ ట్రేడ్, మోడరన్ ట్రేడ్, క్విక్-డెలివరీ ప్లాట్ఫామ్లు మరియు ఐటిసి స్టోర్లలో రెండు అనుకూలమైన పరిమాణాలలో అందుబాటులో ఉంటుంది: రూ. 5 ధర లో 16గ్రా ప్యాక్ మరియు రూ. 60 ధర లో 128గ్రా ప్యాక్ లభిస్తుంది.

## జాతిపిత మహాత్మాగాంధీకి మైసిగ ండిలో ఘన నివాళి



కడ్తాల్, మేజర్న్యూస్ (జనవరి 31): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్లాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జవహర్లాల్ నాయక్ మాట్లాడుతూ అహింసను ఆయుధంగా మార్చి ఉప్పు సత్యాగ్రహంతో బ్రిటీష్ వారిని గడగడలాండించిన ధీశాలి గాంధీజీ అన్నారు. ఆయన ఆశయసాధనకు యువత నడుంబిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు హీరాసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్గౌడ్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరామ్ నాయక్, రాజు, సుధీర్, అమర్ సింగ్ , సాయికుమార్ నాయక్, రమేష్ ,జగన్ , గోపి, బాబూలాల్ , అర్జున్ , కిషన్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# తోట సేవలు గొప్పవి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తోట సత్యనారాయణ గ్రంథాలయ ఉద్యోగి ఉద్యోగవిరమణ చేశారు.చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో రిటైర్మెంట్ ఫంక్షన్ జరిగింది..లైబ్రరీ ఉద్యోగులు ఈ వేడుక లో పాల్గొని సత్యనారాయణ సేవలను కీర్తించారు.చైర్మన్ ఉపేందర్ రెడ్డి కార్యదర్శి పద్మజ ఉద్యోగులు పాల్గొని తోటను సత్కరించారు.తోట సేవలు గొప్పవన్నారు.

## మాడ్గుల నూతన సి.ఐగా వేణుగోపాల్రావు

**ప్రస్తుత సి.ఐ జగదీష్ ఇబ్రహీంపట్నం పోలీస్స్టేషన్కు బదిలి**



మాడ్గుల, మేజర్న్యూస్ (జనవరి 31): మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఐ. జగదీష్ ఇబ్రహీంపట్నం పోలీస్స్టేషన్కు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో స్పెషల్బ్రాంచ్ నుండి టి. వేణుగోపాల్రావు మాడ్గుల నూతన సి.ఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు మాడ్గుల నూతన సి.ఐగా వేణుగోపాల్రావును, ప్రస్తుత సి.ఐ జగదీష్ను ఇబ్రహీంపట్నం పి.ఎస్కు బదిలీ చేస్తూ రాచకొండ పోలీస్ కమీషనర్ శుక్రవారం ఉత్తర్వులు వెలువరించారు. నూతన సి.ఐ వేణుగోపాల్రావు శనివారం మాడ్గులలో బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

# పరిగిలో రూ.500 నకిలీ నోట్ల కలకలం...

- ఒకేసారి రూ.30 వేలు నకిలీ నోట్లు
- సీఎస్‌సి సెంటర్ నిర్వాహకుడి పై ఫిర్యాదు
- బోరున విలపిస్తున్న భాదిత మహిళ రైతు
- విచారణ చేపట్టిన పరిగి పోలీసులు


నకిలీ నోట్లు ఇచ్చారంటూ ఆరోపిస్తున్న భదిత మహిళ రైతు సుగుణమ్మ.


బాధిత మహిళ రైతు కు వద్ద ఉన్న నకిలీ నోట్లు.

పరిగి,మేజర్ న్యూస్ (జనవరి 31)ఃపంట రుణం డబ్బులు డ్రా చేసుకుని ఖర్చు పెట్టడానికి వెళ్తే డ్రా చేసిన డబ్బులు రూ.500 నకిలీ నోట్లు అని చెప్పడంతో అవాక్కయిన భాదిత మహిళ బోరున విలపిస్తూ సిఎస్సి సెంటర్ నిర్వహికుడిపై పరిగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ....పరిగి పట్టణం శాంతి నగర కాలోనికి చెందిన సుగుణమ్మ జనవరి నెల 24 వ తేదీన తన ఖాతాలో జమ అయిన పంట రుణం డబ్బులు డ్రా చేసుకునేందుకు పట్టణంలోని స్థానికంగా ఉన్న మల్లెమోని గుడాకు గ్రామానికి చెందిన సీఎస్పీ సెంటర్ ఇరిగేషన్ కార్యాలయం పక్కన ఉన్న సెంటర్ కు వెళ్లి 30 వెలు డ్రా చేసింది. డ్రా చేసిన డబ్బులు తీసుకెళ్ళి నేరుగా ఇంట్లో బీరువాలో పెట్టీ పొలం పనులు చేసుకున్నని, శుక్రవారం ఉదయం అట్టి డబ్బులో ఒక 500 ప్రవేట్ ఫైనాన్స్ వారికి చెల్లిస్తే తిరస్కరించి నకిలీ నోటు అని చెప్పగా వెంటనే మిగతా నోట్లు తీసుకుని డబ్బులు డ్రా చేసుకుని వెక్కిన్ సెంటర్ దగ్గరకు వెళ్లి అడిగితే నేను నకిలీ నోట్లు ఇవ్వలేదు అని సమాధానం చెప్పడంతో వెంటనే బాధిత మహిళా సుగుణమ్మ పరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో నకిలీ నోట్లు ఎలా వచ్చాయి ఎవరు ఇచ్చారు ఎలా చెలామణి అవుతున్నాయనే కోణం లో పరిగి పోలీసుకు విచారణ చేస్తున్నారు.

# కీసర ఇన్స్పెక్టర్ వెంకటయ్య బదిలీ

- కస్పరాజు శ్రీనివాస్ కొత్తగా బాధ్యతలు స్వీకరణకు




కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 31):రాచకొండ కమిషనరేట్‌లో పరిపాలనా అవసరాల దృష్ట్యా పోలీసు ఇన్స్పెక్టర్ల బదిలీలు కొనసాగుతున్నాయి. తాజా ఉత్తర్వుల మేరకు కీసర ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఎల్బీనగర్ ఎస్వోటీకి బదిలీ కాగా, కస్పరాజు శ్రీనివాస్ మహేశ్వరం ఎస్వోటీ నుంచి కీసర పోలీస్ స్టేషన్‌కు చేరుకోనున్నారు.సంబంధిత అధికారుల ఆదేశాల ప్రకారం, బదిలీ అయిన ఇన్స్పెక్టర్లు తక్షణమే బాధ్యతల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది.

# కాంగ్రెస్ హయాంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ హయాంలో పరిగిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
- స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలను కాంగ్రెస్ కైవసం చేస్తుంది
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 31):కాంగ్రెస్ హయాంలో ఇంటిం టికి సంక్షేమ పథకాలు అందించి తీరుతామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పిఎసిఎస్ ప్రాంతీయ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్చుకోలేక ప్రతిపక్షాలు మాయమాటలు చెబుతున్నారని అన్నారు. ఏ ప్రభుత్వం చేయని అనేక రకాలైన సంక్షేమ పథకా లు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామ న్నారు. పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని



స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ 2 అధ్యక్షుడు భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షు డు శివరాం నాయక్, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు రవీందర్ నాయక్, విట్టల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మండల నాయకులు ఆనందం, కృష్ణరెడ్డి, అంతారం మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మోత్కూ రి వెంకటేష్, బాబు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం...

ముషీరాబాద్/ రవీంద్రబాద్ మేజర్ న్యూస్ :సంచాలకలు, ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమ కార్యాలయములో నిర్వహించిన స్పర్శ లెప్రొసి అవగాహన సదస్సులో డాక్టర్ బి. రవీంద్ర నాయక్ గారు మాట్లాడుతూ తెలంగా ణ స్టేట్లో జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమములు విరివిగా జరిగినందున 1983 సంవత్సరములో బహుళ ఔషద చికిత్స ప్రారంభమయ్యేనాటికి రాష్ట్రములో వ్యాధిగ్రస్తుల తీవ్రత ప్రతి పదివేలమంది జనబాలలో 106 కాగా అదినేడు 0.44 కు తగ్గి, తెలంగాణ స్టేట్ , కుష్టు వ్యాధి నిర్మూలనలో పురోగతిచెంది కుష్టువ్యాధిని ఎలిమినేట్ (దూరము) చేస్తున్న స్టేట్ గా 2005వ సంవత్సరమునుండి నేటివరకుగుర్తింపు పొందడమే కాక ఆగుర్తింపును అలాగే నిలబెట్టుకుంటునే ఉన్నది. అందుకు కృషి చేసిన సిబ్బందిని కొనియాడరు.డాక్టర్ డి. జాన్ బాబు స్టేట్ లెప్రొసి ఆఫీసర్ మాట్లాడుతూ స్టేట్ లో కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమవిధులు: ముఖ్యముగా కుష్టు వ్యాధిగ్రస్తులను కనుగొని వారికి ఉచిత బహుళ ఔషద చికిత్స అందజేయడము, వ్యాధిగ్రస్తులలో అంగ వైకల్యనిర్మూలన – పునరావాసం కోసం వైద్యపరమైన చెర్యలుచేపట్టడం, అందుబాటులో యున్న మానవ వనరులలో శిక్షణ (ట్రైనింగ్) ద్వారా నైపుణ్యత పెంచుట, సరిఅయిన సమాచారం, ఆరోగ్య విద్యా విజ్ఞానము, పెద్దఎత్తున ప్రచారము ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడమువలన ఈపురోగతి సాదించమని అన్నారు.

రాష్ట్రములో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉప ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రిలలో, ఏరియా ఆసుపత్రిలలో, జిల్లా ఆసుపత్రిలలో, భోధన ఆసుపత్రిలలో (టీచింగ్ హాస్పిటల్స్ లో )వ్యాధిగ్రస్తులకు ఉచిత చికిత్స, సేవలు మరియ కౌన్సిల్లింగ్ ఇవ్వడము జరుగుచున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో డా. జి డి నాయుడు సెక్రెటరీ హిందూ కుష్ట నివారన్ సంఘ్, డాక్టర్ ప్రదీప్ కుమార్, వనిత పారా మెడికల్ ఆఫీసర్, ఫిజియో థెరపిస్ట్ పార్థసారథి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్ రాధా కిషన్,జి. వి రమణ, అనిత, రమేష్ నాయక్, సకలా రెడ్డి, లింగ్య నాయక్ , దేవిసింగ్, జ్యోతి బాయి, ధరణి కుమార్, రవీందర్ రెడ్డి, జాఫర్, నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

మెడికల్ అండ్ తెలంగాణ గజెటెడ్ ఫోరం అద్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి సునిల్ పాల్గొన్నారు కుష్టు వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకుంటాము కుష్టు వ్యాధిని అంతమొందిస్తాము అని ప్రతిజ్ఞ చేశారు

# పేదల భూములపై మైరాన్ హోమ్స్ కన్ను

- నాలా లను సైతం కబ్జా
- అడిగేందుకు వెళ్తే దాడులకు సైతం వెంటాడని సిబ్బంది
- జిల్లా అదనపు కలెక్టర్ కు బాధిత రైతుల పిర్యాదు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 31)ః రైతులు తమ భూములను మైరాన్ హోమ్స్ కబ్జా చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని,దానిని అడ్డుకోవాలని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ కు ఎనికె పల్లి రైతులు పిర్యాదు చేశారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఎనికె పల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న మైరాన్ హోమ్స్ సంస్థ పెద్ద ఎత్తున్న వెంచర్ చేసింది.కొంత మంది రైతులు వారి భూములను మైరాన్ హోమ్స్ కు అమ్ముకున్న రైతుల పొలాల చుట్టూ ఫ్రీ కాస్ట్ (కంచె) వేసింది. రైతుల (ఇనామ్) పట్టా కలిగి ఉన్న రైతులను భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని స్థానిక రైతులు వాపోతున్నారు.రైతుల భూములను జేసీబీలతో రాత్రి రాత్రి పనులు సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వే నంబర్ 115 లో రైతులం ఉన్నామని దానిని కబ్జా చేసేందుకు చూస్తుందని మండిపడ్డారు. రైతుల భూములు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు


అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌కు ఫిర్యాదు చేస్తున్న రైతులు

సాగిస్తూనే శివ సాగర్ ప్రాజెక్ట్ కు వెళ్ళే వాటర్ నాలాల ను సైతం కబ్జా చేసిందని, శివ సాగర్‌కు నీటిని అధ్యధికంగా ఈ నాల ద్వారానే నీరు వెళ్తుంది.దీని పై ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.రైతుల భూములను ఆక్రమించాలని చూస్తున్న మైరాన్ హోమ్స్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు భీమయ్య, బుజ్జమ్మ, విజయ్ కుమార్ పెంటయ్య తదితరులు ఉన్నారు.

## సన్‌ఫీస్ట్ తాజా బిస్కెట్ బ్రాండ్ 'వావ్జర్స్' విడుదల

హైదరాబాద్,మేజర్ న్యూస్ :
బిస్కెట్ల విభాగంలో వినియోగదారులకు విభిన్నమైన ఇంద్రియ అనుభవాలను తీసుకురావడానికి ప్రసిద్ధి చెందిన ఐటిసి యొక్క సన్‌ఫీస్ట్, దాని తాజా ఆవిష్కరణ – సన్‌ఫీస్ట్ వావ్జర్స్ ను విడుదల చేసింది. క్రంచీనెస్ మరియు ఆహ్లాదకరమైన రుచుల అసమానమైన మిశ్రమంతో క్రాకర్ విభాగాన్ని పునర్నిర్వచించడానికి రూపొందించబడిన సన్‌ఫీస్ట్ వావ్జర్స్ స్నాక్ టైమ్‌ను పునర్నిర్వచించడానికి మరియు రుచికరమైన క్రాకర్ విభాగానికి తీపి, ఆహ్లాదకరమైన మలుపును తీసుకురావడానికి సిద్ధమైంది. క్రాకర్లలో వినియోగదారుల ప్రాధాన్యతను నడిపించే కీలక అంశాలలో 'క్రంచీనెస్' ఒకటిగా నిలిచింది. సన్‌ఫీస్ట్ వావ్జర్స్ అసాధారణమైన 14–లేయర్ పరిపూర్ణమైన క్రాకర్ డిజైన్‌ను కలిగి ఉంది. ఇది అసాధారణమైన క్రిస్పీనెస్ మరియు ఆహ్లాదకరమైన ఆకృతిని అందిస్తుంది. సాంప్రదాయ రుచుల కు భిన్నంగా , సన్‌ఫీస్ట్ వావ్జర్స్ రెండు రుచికరమైన వేరియంట్‌లను పరిచయం చేసింది. అవి చీజ్ క్రీం ఎన్‌రోబ్డ్ క్రాకర్ మరియు లెమన్ క్రీం ఎన్‌రోబ్డ్ క్రాకర్.ఈ వైవిధ్యమైన రుచులు, అదనపు ఆనందం కోసం చక్కెర చిలకరించడం మరియు 14 క్రిస్పీ లేయర్‌లతో కలిపి, నిజంగా బహుళ రుచుల అనుభవాన్ని అందిస్తాయి, ఇది తమ కుటుంబాలకు ఆహ్లాదకరమైన విందులు కోరుకునే గృహిణులు మరియు ప్రయాణంలో ఆనందాల కోసం చూస్తున్న యువకులకు ఆకర్షణీయంగా ఉంటుంది.ఈ విడుదలకు అనుబంధంగా, బ్రాండ్ విప్లవాత్మక చిరుతిండి యొక్క సారాంశాన్ని సంగ్రహించే ఉత్తేజకరమైన కొత్త ప్రకటన ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. 'ఇస్కే హర్ బైట్ మే హై వావ్!' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ టివిసి ఓగిల్వీ ద్వారా నేపధ్యీకరించబడింది.

తాజా ఆవిష్కరణపై ఐటిసి లిమిటెడ్‌లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ, "సన్‌ఫీస్ట్ వావ్జర్స్ కేవలం స్నాక్ కంటే ఎక్కువబీ ఇది ప్రీమియం క్రంచ్‌ను ఆకర్షణీయమైన, పసందైన రుచు లతో కలిపే ఇంద్రియ అనుభవం. ఈ ఆవిష్కరణతో, మేము క్రాకర్ విభాగంలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తున్నాము మరియు అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలను తీరుస్తున్నాము" అని అన్నారు.

## 3న సీతారామారావు రచన 'విచిత్రాలు' పుస్తకావిష్కరణ మానస కార్యదర్శి రఘుశ్రీ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీమానస ఆర్ట్ థియేటర్స్,జీయస్‌ఆర్,ఫ్రెండ్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'విచిత్రాలు'గ్రంథావిష్కరణ సభ ఈనెల 3న త్యాగరాయగానసభలో ఆదివారం సా.5గం.లకు నిర్వహిస్తున్నారు. ' నా కోసమే నీవున్నదీ..'శీర్షికన ఈ సందర్భంగా సినీసంగీత విభావరి ఉంటుంది.గట్టుపల్లి సీతారామరావు రచించిన పుస్తకం ఇది.నేటినిజం పత్రిక సంపాదకులు బైసదేవదాసు,ఆచార్య టి.గౌరీశంకర్(పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం). బండారుపల్లి రామచంద్రరావు మానస అధ్యక్షులు, డా.లలిత వాణి,కీర్తిపురస్కార గ్రహీత , సంస్థ కార్యదర్శి రఘుశ్రీ, జీయస్‌ఆర్,ఫ్రెండ్స్ ఈవెంట్స్ కార్యదర్శి పుస్తకరచయిత సీతారామారావులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈమేరకు మానస రఘుశ్రీ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఈ గ్రంథాన్ని రఘుశ్రీకి అంకితమిస్తున్నట్లు రచయిత సీతారామారావు తెలిపారు.